Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

Postal regd: GTR/115/2025-27

# రాజధాని వార్తలు
# RAJADHANI VARTALU

ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 11 సంచిక (Issue) : 49 పేజీలు (Pages) : 8 వెల : రూ. 2.00 (Andhra Pradesh Capital's First Telugu Weekly)

గురువారం, 2 - 4 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com RNI : APTEL/2015/66622 Postal regd: GTR/115/2025-27 స్థాపితం : 2015


## ఇది మా మత్స్య సంపద...ఇతర రాష్ట్రాల జాలర్లు రావడం కరెక్ట్ కాదు



**అమరావతి, (రాజధాని వార్తలు):** ఇతర రాష్ట్రాల జాలర్లు ఆంధ్రప్రదేశ్ జలాల్లోకి ప్రవేశించి చేపల వేట సాగించడం ఏమాత్రం సరికాదని, ఇక్కడి మత్స్యకారుల జీవితాలను దెబ్బతీసే ఈ చర్యలను ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్థానిక మత్స్యకారుల ప్రయోజనాలకు ప్రభుత్వం పూర్తి అండగా నిలుస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. నేడు నాయుడుపేటలో ఇళ్ల పంపిణీ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మాట్లాడిన సీఎం, పొరుగు రాష్ట్రాల జాలర్ల చొరబాట్లను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఈ విధానం వల్ల స్థానిక మత్స్యకారుల జీవనోపాధికి తీవ్ర నష్టం వాటిల్లుతోందని, దీనిని అడ్డుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు తక్షణ చర్యగా నెల్లూరు తీర ప్రాంత పరిరక్షణ కోసం రెండు ప్రత్యేక గస్తీ బోట్లను మంజూరు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. అవసరమైతే మరో నాలుగు గస్తీ బోట్లను కూడా పంపించి తీరప్రాంత నిఘాను మరింత కట్టుదిట్టం చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక మత్స్యకారులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యతను నెల్లూరు, తిరుపతి జిల్లాల కలెక్టర్లకు అప్పగిస్తున్నట్లు తెలిపారు. "మనకు సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉంది. మన మత్స్య సంపద మన మత్స్యకారులకే చెందాలి. తమిళనాడు, పుదుచ్చేరి నుంచి వచ్చి మన జలాల్లో చేపలు పట్టుకోవడానికి వీల్లేదు. వారిని ఇక్కడికి రానివ్వకుండా కట్టడి చేస్తాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. గతంలో తీర ప్రాంత నిఘా కోసం తాము 20 బోట్లను ఏర్పాటు చేస్తే, వైసీపీ ప్రభుత్వం వాటిని గాలికి వదిలేసిందని, ఫలితంగా 12 బోట్లు నాశనమయ్యాయని ఆయన ఆరోపించారు. మత్స్యకారులకు అన్యాయం జరగకుండా చూడటం తన బాధ్యత అని పునరుద్ఘాటించారు. ఇదే సభలో మత్స్యకారుల సంక్షేమానికి తీసుకుంటున్న మరిన్ని చర్యలను కూడా సీఎం వివరించారు. చేపల వేట నిషేధ సమయంలో ఇచ్చే భృతిని "మత్స్యకార సేవ" పథకం ద్వారా రూ.20 వేలకు పెంచినట్లు తెలిపారు. ఈ పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 1.29 లక్షల కుటుంబాలకు రూ. 259 కోట్లను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. మత్స్యకారులకు నష్టం కలిగించేలా గత ప్రభుత్వం తీసుకొచ్చిన 217 జీవోను కూడా రద్దు చేశామని గుర్తు చేశారు.

## సమాజ సేవలో "అర్జాస్ స్టీల్" ముందంజ

### - జిల్లా స్థాయిలో 'పి4' అవార్డు అందుకున్న అర్జాస్ స్టీల్ పరిశ్రమ





**అనంతపురం, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి4 (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్ట్నర్‌షిప్) పథకం కింద జిల్లా స్థాయిలో నిర్వహించిన అవార్డుల్లో అర్జాస్ స్టీల్ ప్రైవేట్ లిమిటెడ్ రెండో స్థాయి పి4 అవార్డును అందుకుంది. అనంతపురం జిల్లాలోని జె ఎన్ టీ యూ ఆడిటోరియంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ చేతుల మీదుగా ఈ అవార్డును ప్రదానం చేశారు ఈ సందర్భంగా అర్జాస్ స్టీల్ తరపున ఎక్స్‌టర్నల్ రిలేషన్స్ & సీఎస్ఆర్ విభాగాధిపతి నరేందర్ మిసా అవార్డును స్వీకరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన పి4 పథకం ఏడాది క్రితం అమల్లోకి వచ్చింది. ఈ పథకం ద్వారా ప్రభుత్వంతో పాటు పరిశ్రమలు, సంస్థలు, ప్రజలు కలిసి సామాజిక అభివృద్ధికి తోడ్పడాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ, నైపుణ్యాభివృద్ధి, సమాజ సంక్షేమం వంటి కీలక రంగాల్లో ఈ పథకం ప్రధానంగా దృష్టి సారిస్తోంది. ఈ పథకం కింద అర్జాస్ స్టీల్‌ను "మెంటర్"గా కూడా గుర్తించారు. సమాజ అభివృద్ధి కార్యక్రమాలకు మార్గదర్శకంగా నిలుస్తూ అర్జాస్ సంస్థ అందిస్తున్న సహకారానికి ఈ గుర్తింపు లభించింది. ఈ అవార్డు తమ సంస్థ సామాజిక బాధ్యత, సుస్థిర అభివృద్ధి పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని అర్జాస్ స్టీల్ ప్రతినిధి నరేందర్ మిసా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా పరిపాలనకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో కూడా ఇదే దిశగా సేవలు కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

## లోక్‌సభ వేదికగా మావోయిస్టులకు అమిత్ షా వార్నింగ్



**ఢిల్లీ :** నక్సలిజం నిర్మూలనపై లోక్‌సభలో చర్చ మట్నదలైంది. మావోయిస్టులపై కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా స్టేట్‌మెంట్ ఇచ్చారు. మావోయిస్టుల ఏరివేతకు రేపే (మార్చి 31) డెడ్ లైన్ అని తెలిపారు. బస్తర్‌లో ప్రస్తుతం మావోలు లేరని.. మావోయిస్టు రహిత ప్రాంతంగా మారిందని వెల్లడించారు. బస్తర్‌లో ఆదివాసీలకు ప్రస్తుతం అన్ని ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని చెప్పారు. అభివృద్ధి దిశగా బస్తర్ ప్రాంతం ముందుకెళ్తోందని తెలిపారు. మావోల లొంగుబాటుకు రేపే (మంగళవారం) ఆఖరి తేదీ అని.. అభివృద్ధి లేదంటూ ఆయుధాలు పట్టుకోవడం సరికాదని హితవుపలికారు అమిత్ షా. ఆయుధాలు వీడని వారి అంతు చూస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. కాంగ్రెస్ హయాంలో విలీన ప్రాంతాలను నిర్లక్ష్యం చేశారని.. కాంగ్రెస్ పాలనలోనే గిరిజన ప్రాంతాలు ఎందుకు అభివృద్ధి చెందలేదని ప్రశ్నించారు. వారి పాలనలో బస్తర్ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదని.. గిరిజనులను 60 ఏళ్లపాటు కాంగ్రెస్ విస్మరించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ నిర్వాకం వల్లే దేశంలో మావోయిజం పెరిగిందని కేంద్ర హోంమంత్రి ఆరోపించారు. మావోయిజం వల్ల 12 రాష్ట్రాల్లో అభివృద్ధి కుంటుపడిందని అమిత్ షా ధ్వజమెత్తారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని.. తమ వల్లే నక్సల్స్ విముక్త భారత్ సాధ్యమవుతోందని లోక్‌సభ వేదికగా కేంద్ర మంత్రి ప్రకటించారు.

## సేవా స్వర్ణనంది నేషనల్ పురస్కారం అందుకున్న వి.వి.సాంబశివరావు





**విజయవాడ, (రాజధాని వార్తలు):** ఉగాది ఉత్సవాల సందర్భంగా లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320ఏ ఆధ్వర్యంలో పరాభవ నామ సంవత్సర ఉగాది సేవా స్వర్ణనంది నేషనల్ లెవెల్ పురస్కారం విజయవాడకు చెందిన వి.వి.సాంబశివరావు అందుకున్నారు. ది కృష్ణా డిస్ట్రిక్ట్ లారీ ఓనర్స్ అసోసియేషన్ ఎన్జీవో ప్రోగ్రాం మేనేజర్‌గా పనిచేస్తున్న సాంబశివరావు చేస్తున్న సామాజిక సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు ఆయనకు లభించింది. ఆదివారం సికింద్రాబాద్‌లోని లయన్స్ భవన్ నందు నిర్వహించిన కార్యక్రమంలో అవార్డుతో సత్కరించడం జరిగింది. సాంబశివరావు ప్రోగ్రామ్ మేనేజర్‌గా అనేక సేవా కార్యక్రమాలు, బ్లడ్ డొనేషన్, ఐ క్యాంపులు, సి పి ఆర్ ట్రైనింగ్ ప్రోగ్రాములు అనేకం నిర్వహించి పలు బహుమతులు అందుకోవడం జరిగింది. కలెక్టర్ అవార్డు, డిస్ట్రిక్ట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ల అవార్డు, డాక్టర్.సమరం, రాష్ట్ర హెల్త్ మినిస్టర్ చే అవార్డు , హైదరాబాద్ నందు ఆల్ ది బెస్ట్ లయన్ అకాడమీ వారిచే ఉగాది పురస్కారం తీసుకోవటము జరిగినది.

కాగా ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ లయన్ డాక్టర్ జి.మహేంద్ర కుమార్ రెడ్డి, సురేష్ జగ్నాని, యాదయ్య గౌడ్, శశికాంత్, లయన్స్ మెంబర్లు సాంబశివరావును సత్కరించి, మెమోంటో, స్వర్ణ నందిని బహుకరించారు.

## లాకర్లలోని వస్తువులను బ్యాంకులు చూడవు, రికార్డు చేయవు

**న్యూఢిల్లీ :** వినియోగదారులు లాకర్లలో ఉంచే విలువైన వస్తువులను బ్యాంకులు చూడలేవని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. వాటిని చూడటం లేదా రికార్డు చేయడం బ్యాంకింగ్ నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందని అన్నారు. బ్యాంకు లాకర్లలో భద్రపరిచిన విలువైన వస్తువుల బీమా కవరేజీ అంశంపై ఆమె మాట్లాడారు. వస్తువుల ఆధారంగా బీమా కవరేజీ ఉంటుందనే వాదనను ఆమె తోసిపుచ్చారు. ఆర్బీఐ నిబంధనల ప్రకారం దొంగతనం, అగ్నిప్రమాదం, బ్యాంకుల్లో మోసాలు వంటి సందర్భాల్లో నష్టం వాటిల్లితే పరిహారం అందిస్తాయని అన్నారు. లాకర్ వార్షిక అద్దెకు 100 రెట్లు పరిహారాన్ని బ్యాంకులు చెల్లిస్తున్నట్లు తెలిపారు. కానీ లాకర్లలోని వస్తువులను బ్యాంకులు తనిఖీ చేయలేవు కాబట్టి విలువ ఆధారంగా పరిహారం చెల్లించడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. ప్రస్తుతానికి బీమా కవరేజీకి



సంబంధించి కొత్త ప్రతిపాదనలేవీ పరిశీలనలో లేవని స్పష్టం చేశారు.

## అన్నదాతలను మోసం చేస్తే కఠిన చర్యలు తప్పవు : మంత్రి

**(నెల్లూరు, (రాజధాని వార్తలు):** జిల్లాలో ఆంధ్రప్రదేశ్ పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటన విజయవంతంగా సాగుతోంది. కోవూరు మండలం ఇనమడుగులో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన మంత్రి.. అనంతరం గూడూరు మండలం పేడూరు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పేడూరు ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలోని వ్యవసాయ రైతుల సదస్సుకు మంత్రి నాదెండ్ల, ఎమ్మెల్యే సోమిరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి పలు అంశాలపై వారికి భరోసా కల్పించారు. కూటమి ప్రభుత్వం అన్నదాతలకు ఎప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఎలాంటి సమస్యలు ఉన్నా ప్రభుత్వం దృష్టికి తేవాలన్నారు మంత్రి నాదెండ్ల మనోహర్. ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత అన్నదాతలు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇస్తున్నామని ఆయన చెప్పారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు వైసీపీ ప్రభుత్వంలో ఏర్పాటు చేయలేదని అన్నారు. కూటమి ప్రభుత్వంలో కేంద్రాలను రైతులకు అనుకూలంగా ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. అన్నదాతలు, ప్రభుత్వానికి రైస్ మిల్లర్లు వారధి వంటివారని.. రైతును దోపిడీ చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తూకాల్లో ఎక్కువ ధాన్యం తీసుకుంటున్నట్లు ఫిర్యాదులు వస్తున్నాయని.. అన్నదాతలను దోపిడి చేస్తే కఠిన చర్యలు ఉంటాయని మంత్రి నాదెండ్ల చెప్పారు. న్యాయబద్ధంగా పారదర్శకంగా రైతుకు గిట్టుబాటు ధర వచ్చేలా చూస్తామని హామీ




ఇచ్చారు. సమస్యలు ఉంటే వాట్సాప్‌లో మెసేజ్ పెట్టాలని, అధికారులకూ చెప్పాలని రైతన్నలకు మంత్రి సూచించారు. సమస్యలను బాధ్యతగా తీసుకుని తొలగిస్తామని.. మీ సమస్యలు తెలుసుకునేందుకు ఇక్కడికి వచ్చినట్లు మంత్రి చెప్పుకొచ్చారు. జాతీయ ఉపాధి పథకం కింద గ్రామాల్లో ధాన్యం కల్లాలు ఏర్పాటు చేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు.

## అమరావతిని రాజధానిగా ఒప్పుకుంటున్నారా? వైసీపీకి హోంమంత్రి సూటి ప్రశ్న



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ఏపీలో లా అండ్ ఆర్డర్ విషయంలో పటిష్ఠంగా పని చేస్తున్నామని హోంమంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేశారు. ఈవ్‌టీజింగ్ జరగకుండా శక్తి టీమ్స్ పనిచేస్తున్నాయని తెలిపారు. సోమవారం హోంమంత్రి మీడియాతో మాట్లాడుతూ..మూలపేట పోర్టు 70 శాతం పూర్తి చేసింది కూటమి ప్రభుత్వమే అని అన్నారు. ప్రతీ విషయంలో 'క్రెడిట్' చోరీ చేయాలని వైసీపీ నేతలు ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. 'మాది పని చేస్తున్న ప్రభుత్వం.. వాటాలు అడగని ప్రభుత్వం' అని తేల్చి చెప్పారు. గతంలో వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో చాలా ప్రాజెక్టులను ఎత్తేసిన పరిస్థితి ఏర్పడిందని అనిత విమర్శించారు. వైసీపీ వాళ్లు వాటాలు, భాగస్వామ్యం అడిగారు కాబట్టే చాలా ప్రాజెక్టులు వెనక్కి వెళ్లిపోయాయన్నారు. రాజధాని అమరావతిపై మండలిలో కూడా తీర్మానం చేయాలని వైసీపీ నేతలు చెబుతున్నారని.. ఇంతకీ వారు రాజధానిగా అమరావతిని ఒప్పుకుంటున్నారా? లేదా? సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఒకవేళ స్వాగతిస్తే ఎందుకు అసెంబ్లీకి రావట్లేదని నిలదీశారు. 'ప్రాజెక్టుల కోసం ఏ రైతు కూడా కన్నీరు కారుస్తూ భూమి ఇవ్వకూడదు. అది మా పాలసీ' అని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అహర్నిశలు కష్టపడుతున్నారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# తమిళ జాలర్ల అక్రమ ప్రవేశాన్ని అరికట్టేందుకు నూతన హైస్పీడ్ బోటును వెంటనే కొనుగోలు చేయండి

**- మత్స్యశాఖ అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**
**- తక్షణమే నిధులు మంజూరు - మరో బోటును అద్దెకు ఏర్పాటు చేయాలని సూచన - నూతన బోటును మత్స్యకారులకే కేటాయించాలని ఆదేశం**




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ పరిధిలో మత్స్యకారుల భద్రత మరింత బలోపేతం చేయడానికి, తమిళ జాలర్ల ఆగడాలను అరికట్టేందుకు సముద్ర తీరంలో గస్తీని ముమ్మరం చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లఆదేశించారు. ఈ నేపథ్యంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన 450 హెచ్‌పి సామర్థ్యం గల హైస్పీడు బోటునుతక్షణమే కొనుగోలు చేయాలని మత్స్యశాఖ అధికారులకు కలెక్టర్ సూచించారు. శనివారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో మత్స్యశాఖ అధికారులు, తీర ప్రాంతంలోని 9 మండలాల తహశీల్దార్లతో కలెక్టర్, సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మత్స్యకారుల భద్రతకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో కట్టుబడి ఉందని తెలిపారు. ప్రస్తుతం రెండు బోట్లు సముద్రంలో గస్తీ నిర్వహిస్తున్నాయని, వీటిని హై స్పీడ్ బోట్స్‌గా అప్ గ్రేడ్ చేస్తామన్నారు. వీటికి అదనంగా రూ. 1.20 నుండి రూ. 1.50 కోట్ల అంచనా వ్యయంతో 450 హెచ్‌పి హైస్పీడ్ గల మరొక బోటు కొనుగోలు చేయాలని, అవసరమైన నిధులను తక్షణమే మంజూరు చేస్తామని తెలిపారు. బోటులో వీడియో రికార్డింగ్ సదుపాయం కలిగిన రెండు బైనాక్యులర్లు, అధిక సామర్థ్యం గల తాడులు (రోప్స్), ఫైర్ ఎక్స్టింగ్విషర్లు, రెండు ఫ్లాష్ లైట్లు, రెండు మెడికల్ కిట్లు వంటి అవసరమైన అన్ని భద్రతా పరికరాలను వెంటనే కొనుగోలు చేయాలని ఆదేశించారు. ఖర్చు ఎంతైనా సరే అధునాతన సాంకేతికతతో కూడిన బోటును కొనుగోలు చేయాలని స్పష్టం చేశారు. నూతనంగా కొనుగోలు చేసే బోటును మత్స్యకారులకే కేటాయించి, దాని నిర్వహణ, ఆపరేషన్లను వారే చూసుకునేలా చేయాలని సూచించారు. ఈ హైస్పీడ్ బోటు ద్వారా సముద్రంలో వేగవంతమైన గస్తీ నిర్వహించడంతో తమిళనాడు జాలర్ల అక్రమ ప్రవేశాన్ని సమర్థవంతంగా అరికట్టవచ్చని పేర్కొన్నారు. దూరం నుంచే వారి కదలికలను బైనాక్యులర్ల ద్వారా గుర్తించి, వీడియో రికార్డింగ్ చేయడం కూడా సాధ్యమవుతుందని తెలిపారు. ఈ బోటు మత్స్యకారుల భద్రతతో పాటు వారి జీవనోపాధికి కూడా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. కొత్త హై స్పీడ్ బోట్ వచ్చేవరకు ఒక హై స్పీడ్ బోట్‌ను అద్దెకు రెండు రోజులలోపు జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లో అందుబాటులోకి తీసుకు రావాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఫిషరీస్ జాయింట్ డైరెక్టర్ డా. శాంతి నెల్లూరు, అసిస్టెంట్ డైరెక్టర్ చాంద్ బాషా, తీరప్రాంత మండలాల తహశీల్దార్లు అల్లూరు, కావలి, ఇందుకూరుపేట, టీపీ గూడూరు, ముత్తుకూరు విడవలూరు తహసీల్దార్, చంద్రశేఖర్, మత్స్య శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి వేములపాటి అజయ్ రూ. 50,000లు తక్షణ సహాయం




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** మార్కాపురం బస్ అగ్ని ప్రమాదంలో ఆత్మ కూరు చిన్నయ్య ప్రాణాలు కోల్పోవటం హృదయ విదారకం. రోజువారీ కూలి పనులతో కుటుంబాన్ని పోషిస్తున్న ఒక పేద కుటుంబానికి ఇది తీరని లోటు. ఈ విషాద సమయంలో “మేమున్నాం” అని చెప్పటమే కాకుండా తక్షణ సహాయం అందించమని జనసేనా జిల్లా పర్యవేక్షకులు వేములపాటి అజయ్ ఇక్కడకు పంపినట్లు జనసేన ప్రధాన కార్యదర్శి గునుకులు కిషోర్ అన్నారు. మార్కాపురం బస్సు అగ్ని ప్రమాద సంఘటనలో ప్రాణాలు కోల్పోయిన ఉదయగిరి, కలిగిరి మండలం, నాగ సముద్రం పంచాయితీ, బొమ్మలాయ్ చెరువు గ్రామం జనసేన మద్దతుదారులు ఆత్మకూరు చిన్నయ్య కుటుంబాన్ని జనసేన నాయకులు ఈరోజు పరామర్శించారు. ఈ విషాద సమయంలో వారి కుటుంబానికి మేమంతా అండగా ఉన్నామని తెలియజేయడానికి జనసేన జిల్లా నాయకులు గ్రామానికి విచ్చేసి, కుటుంబ సభ్యులను పరామర్శించి జిల్లా పర్యవేక్షకులు, ఏపీ టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ ఉదయగిరి నియోజకవర్గ నాయకులు కాశి ఆధ్వర్యంలో మరణించిన ఉద్యమి కుటుంబానికి రూ. 50,000 ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఏ చిన్న కార్యకర్తకు ఇబ్బంది వచ్చినా మనమంతా తోడు ఉండాలని అజయ్ ఎప్పుడూ చెబుతుంటారు. ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని సహకారాలతో పాటు భవిష్యత్తులో వారి కుటుంబానికి జనసేన పార్టీ చిన్నయ్య కుటుంబానికి అండగా నిలబడుతుంది. వారి పిల్లల భవిష్యత్తు, కుటుంబ అవసరాలకు అన్ని విధాల జనసేన సహాయం అందిస్తుంది. చిన్నయ్య పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబానికి మా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాం అని తెలుపారు. జనసేన పార్టీ ఎప్పుడూ తన కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా భావిస్తుందని, కష్టకాలంలో వారి వెంట నిలబడటం మా బాధ్యతగా భావిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. వేములపాటి అజయ్ సూచనలతో ఐదుగురు ఆడబిడ్డల గల కుటుంబానికి పెద్ద దిక్కైన వారి తల్లికి ఏదైనా ఉపాధి అవకాశం కూడా కల్పించే విధంగా ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ సురేష్‌ని సంప్రదిస్తామని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకుల, జిల్లా కార్యాలయం ఇన్చార్జ్ జమీర్, సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, పప్పునారాయణ, షాజహన్, కావలి నాయకులు వెంకటసుబ్బయ్య, జానీ, జిల్లా సంయుక్త కార్యదర్శి మడపర్తి ప్రశాంత్ గౌడ్, నెల్లూరు నగర కార్యదర్శి జొన్నలగడ్డ హేమచంద్ర యాదవ్, కలిగిరి బండారు లక్ష్మీనారాయణ, వింజమూరు సత్యనారాయణ, నరేష్, గువ్వల వెంకీ, సురేషు, కాకుటూరు రాఘవేంద్ర, తిప్పినేని రమేష్, తేలపోలు రమేష్, గుండాబత్తిన రామ్మూర్తి, మల్యాద్రి రెడ్డి, మదన్ కుమార్ యాదవ్, దుత్తలూరు నాయకులు మహేష్, ఆత్మకూరు అక్బర్, బాషా, శ్రీనివాసులు, దుంపర్లపాడు భాను, షమ్మీ, ముద్రకొలను శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# శీతాలమ్మ గుడి వద్ద చలివేంద్రం ఏర్పాటు

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి పట్టణంలోని కొత్తపేట శీతాలమ్మ గుడి వద్ద బియన్ కండ్రిగ సర్కిల్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య చేతులమీదుగా చలివేంద్రం ప్రారంభించారు. శ్రీకాళహస్తి పట్టణంలో కొత్తపేట శీతాలమ్మ భక్త బృందం వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభించి పుచ్చకాయలను పంచి పెట్టారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ తిమ్మయ్య మాట్లాడుతూ ఎండాకాలం ఉష్ణోగ్రత ఎక్కువగా ఉండటం వలన ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, పట్టణంలో చలివేంద్రాలు ఎక్కువగా ప్రారంభించాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో భక్తి బృందం సీతాలమ్మ గుడి ప్రెసిడెంట్ పాలమంగళం రవి, ఆర్గనైజర్ అత్తింజేరి నాదముని, అశోక్, ప్రకాష్ కత్తి రవి, పోలీస్ హేమంత్, సాయన్న చంద్రారెడ్డి, హరి, వెంకటసుబ్బయ్య, మహేష్ రావు, వెంకటాద్రి




నాయుడు, పోలీస్ బాల గురవయ్య, మునిశేఖర్ పాల్గొన్నారు.

# కొండూరు కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి




**కోవూరు /ఇందుకూరుపేట, (రాజధాని వార్తలు):** ఇందుకూరు పేట మం డలం, గంగపట్నం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ సీని యర్ నాయకులు కొండూరు సుధాకర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో శనివారం మాజీ మంత్రి రాష్ట్ర పి ఏ సి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డికొండూరు సుధాకర్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు అనంతరంస్వర్గీయ సుధాకర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పినారు. మరియు వారితోపాటు వైసీపీ నాయకులు మవులూరు శ్రీనివాసులురెడ్డి గొల్లపల్లి విజయకుమార్, బట్టేపాటి నరేంద్ర రెడ్డి, కొండూరు కృష్ణారెడ్డి, చిరమణ గోపాల్ రెడ్డి, పంబాల జనార్ధన్ రెడ్డి, దండిగుంట ఫణి నాయుడు సిగినం సుబ్రమణ్యం శరత్ తదితరులు ఉన్నారు.

# పిల్లల్లో గేమింగ్ వ్యసనాలను తగ్గించేందుకు కేంద్రం తీసుకుంటున్న చర్యలేంటి?

**- లోక్‌సభలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలు**



**ఢిల్లీ:** దేశంలో పిల్లలపై, ముఖ్యంగా 13 ఏళ్లలోపు వారిపై ఆన్‌లైన్ గేమింగ్ ప్రభావం గురించి ప్రభుత్వం ఏదైనా సర్వే చేపట్టిందా అని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లోక్‌సభలో ప్రశ్నించారు. పిల్లలలో గేమింగ్ వ్యసన సమస్యలను పరిష్కరించడానికి తీసుకున్న చర్యలు, గేమింగ్ వ్యసన విముక్తి కేంద్రాలను ఏర్పాటు చేయడాన్ని ప్రభుత్వం పరిగణించిందా అని ఆరా తీశారు. గత ఐదేళ్లలో దేశంలో ఏర్పాటు చేసిన కేంద్రాల జాబితా, నిధుల వివరాలు కోరారు. పిల్లలలో ఆన్‌లైన్ గేమింగ్ ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాల వివరాలు తెలియజేయాలన్నారు. ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ప్రశ్నలకు కేంద్ర మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి సావిత్రి ఠాకూర్ సమాధానం ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు వినియోగదారులకు బహిరంగ, సురక్షితమైన, విశ్వసనీయమైన, జవాబుదారీగా ఉండే ఇంటర్నెట్ సేవలను అందించడమే లక్ష్యంగా ఉంటాయన్నారు. ఆన్‌లైన్ గేమ్‌లలో వ్యసనం వంటి వివిధ సామాజిక-ఆర్థిక సమస్యలను పరిష్కరించడానికి, కేంద్ర ప్రభుత్వం ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఇంటర్మీడియరీ గైడ్‌లైన్స్ అండ్ డిజిటల్ మీడియా ఎథిక్స్ కోడ్) రూల్స్, 2021 (“ఐటీ రూల్స్, 2021”)ను నోటిఫై చేసిందన్నారు. ఐటీ రూల్స్, 2021, సోషల్ మీడియా మధ్యవర్తిత్వాలపై తగిన శ్రద్ధ వహించాల్సిన బాధ్యతలను తెలియజేస్తాయని చెప్పారు. సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లో ప్రసారం చేయకూడని సమాచారానికి సంబంధించి మధ్యవర్తులు ప్రస్తుతం అమలులో ఉన్న ఏదైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే ఐటీ నియమాలు, 2021 కింద చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ప్రభుత్వం 1 అక్టోబర్, 2023 నుండి ఆన్‌లైన్ గేమింగ్‌పై 28% చొప్పున జీఎస్‌టిని ప్రవేశపెట్టిందని, ఆన్‌లైన్ మనీ గేమింగ్ సరఫరాదారు IGST యాక్ట్ - 2017లో పేర్కొన్న సరళీకృత రిజిస్ట్రేషన్ పథకం కింద ఒకే రిజిస్ట్రేషన్‌ను పొందాలన్నారు. ఆఫ్‌షోర్ ఆన్‌లైన్ మనీ గేమింగ్ సరఫరాదారులను కూడా ఐజీఎస్టీ చట్టం కింద నియంత్రిస్తున్నారని చెప్పారు. అంతేకాకుండా, ఐటీ చట్టంలో దేశ సమగ్రత, రక్షణ, రాష్ట్ర భద్రత, విదేశీ స్నేహ సంబంధాలు, శాంతి భద్రతల ప్రయోజనాల దృష్ట్యా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నియమాలు, 2009లో నిర్దేశించిన ప్రక్రియను అనుసరించి తగిన ఉత్తర్వులు జారీ చేసే నిబంధనలు ఉన్నాయన్నారు. దాంతోపాటు ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ 2022-25 సంవత్సరాల మధ్య (ఫిబ్రవరి, 2025 వరకు) ఆన్‌లైన్ బెట్టింగ్/జూదం/గేమింగ్ వెబ్‌సైట్‌లకు (మొబైల్ అప్లికేషన్‌లతో సహా) సంబంధించి బ్లాక్ చేసేందుకు 1410 ఆదేశాలను జారీ చేసిందన్నారు. ఆన్‌లైన్ గేమింగ్‌తో సహా పందెం, జూదానికి సంబంధించిన విషయాలపై చట్టాలు చేసే అధికారం రాష్ట్ర శాసనసభలకు ఉందన్నారు. సమాచార మరియు ప్రసార మంత్రిత్వ శాఖ ‘ఆన్‌లైన్ గేమ్‌లు, ఫాంటసీ స్పోర్ట్స్ మొదలైన వాటి ప్రకటనలపై” అన్ని ప్రైవేట్ శాటిలైట్ టెలివిజన్ ఛానెళ్లకు కేంద్ర మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని ప్రసారకర్తలందరికీ సూచించిందన్నారు. ఈ మార్గదర్శకాల ప్రకారం, ఏ గేమింగ్ ప్రకటనలోనూ 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సున్న వ్యక్తి ఆన్‌లైన్ గేమింగ్ ఆడుతున్నట్లు చిత్రీకరించకూడదనీ పేర్కొన్నారు. గేమ్‌లో ఆర్థికపరమైన నష్టభయం ఉందని మరియు ఇది వ్యసనానికి దారితీయవచ్చని సూచిస్తూ, ASCI కోడ్‌కు అనుగుణంగా ముద్రిత/స్టాటిక్ మీడియాలోనూ అలాగే ఆడియో/వీడియో రూపాల్లోనూ డిస్క్లెయిమర్ తప్పనిసరిగా ఉండాలి. అంతేకాకుండా ఆన్‌లైన్ గేమింగ్ వల్ల కలిగే ప్రతికూలతలను అధిగమించడంపై విద్యా మంత్రిత్వ శాఖ 2021 సెప్టెంబర్ 27న తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల కోసం ఒక సలహా పత్రాన్ని జారీ చేసింది. తదనంతరం, పిల్లల సురక్షిత ఆన్‌లైన్ గేమింగ్‌పై విద్యా మంత్రిత్వ శాఖ 2021 డిసెంబర్ 10న తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు మరో సలహా పత్రాన్ని జారీ చేసింది. ఆన్‌లైన్ గేమ్‌లు ఆడటం తీవ్రమైన గేమింగ్ వ్యసనానికి దారి తీస్తుందని, దీనిని గేమింగ్ డిజార్డర్‌గా పరిగణిస్తున్నారని ఆ సలహా పత్రం సూచించింది. అన్ని రకాల సైబర్ నేరాలను ప్రజలు నివేదించేందుకు వీలుగా ఎంహెచ్‌ఏ జాతీయ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌ను కూడా ప్రారంభించింది. ఈ పోర్టల్‌లో పేర్కొన్న సైబర్ నేర సంఘటనలు, చట్ట నిబంధనల ప్రకారం తదుపరి చర్యల కోసం సంబంధిత రాష్ట్ర/కేంద్రపాలిత ప్రాంత చట్ట అమలు సంస్థకు పంపబడతాయనీ, ఆర్థిక మోసాలకు సంబంధించిన ఫిర్యాదులను నమోదు చేయడానికి ఈ పోర్టల్‌లో ప్రత్యేక యంత్రాంగాలు ఉన్నాయన్నారు. ఆన్‌లైన్‌లో ఫిర్యాదులు నమోదు చేయడంలో సహాయం పొందడానికి ‘1930’ అనే టోల్‌ఫ్రీ హెల్ప్‌లైన్ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు.

# గ్రామాల సమగ్రాభివృద్ధికి “స్వచ్ఛంధ్ర - స్వర్ణాంధ్ర” - జి.రాగంపేటలో జేసి పర్యటన

**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** గ్రామాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వ యంత్రాంగం స్వచంధ్ర - స్వర్ణాంధ్ర పేరిట పనిచేస్తుందని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ అన్నారు. విజన్ 2047లో భాగంగా ప్రతినెలా 3వ శనివారం నిర్వహించే “స్వచ్ఛ ఆంధ్ర- స్వర్ణ ఆంధ్ర” కార్యక్రమంలో భాగంగా పెద్దాపురం మండలం జి. రాగంపేట గ్రామంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ శనివారం పర్యటించారు. గ్రామాల సమాగ్రా భివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని జేసీ పేర్కొన్నారు. పెద్దాపురం మండలం జి.రాగంపేట గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. అంగన్వాడీ కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్, పాఠశాలలను ఆయన పరిశీలించారు. ప్రభుత్వం పరంగా అందుతున్న సేవలపై ఆరా తీశారు. సదుపాయాలపై సిబ్బంది నుండి వివరాలను రాబట్టారు. ఇంకా ఇంటింటా చెత్త సేకరణ కార్యక్రమాన్ని పరిశీలించారు.

అలాగే చెత్త నుండి సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మణ్ రావు, ఎంపీడీఓ కెవి సూర్యనారాయణ, డిప్యూటీ ఎంపీడీఓ శేఖర్ రెడ్డి, శ్రీహరి, సూర్యనా రాయణ రెడ్డి, గ్రామ సర్పంచ్ బుంగాశేఖర్ బాబు, అడ్డూరి భాస్కరరావు, దూసర్లపూడి ఏసుబాబు, అడపా వెంకటేశ్వరరావు, జలదాన్ని సుబ్రహ్మణ్యంతో పాటు డ్వాక్రా సంఘాల సభ్యులు, ఆశా వర్కర్స్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# శ్రీ క్షేత్రంలో సీతారాములకు పంచామృతాభిషేకాలు




**విజయనగరం, (రాజధాని వార్తలు):** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సీతారాములకు విశేష పంచామృత అభిషేకాలు గావించారు. సాధకులు అంతర్ముఖులై, ఏ ఆనందం కోసం అన్వేషిస్తున్నారో, తమ మనోమందిరాల్లో ఏ ఆకృతిని ప్రతిష్ఠితం చేసుకుని ఆరాధిస్తున్నారో ఆ దివ్యపథానికి సాకారం– శ్రీరాముడు. మనుషుల్లోని రా అంటే 'రాక్షస గుణాలను మ అంటే 'మ'ర్దించే పరమ దైవం– రాముడు. శివకేశవ చైతన్యాన్ని తనలో సమ్మిళితం చేసుకున్న బీజాక్షర సంపుటి శ్రీ రామ నామం. ర, అ, మ అనే మంత్రాక్షరాల మేలు కలయిక అయిన రామ శబ్దాన్ని సృష్టి, స్థితి, లయ కార్యకారణత్వాలకు ప్రతిఫలంగా భావిస్తారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రముఖ భారతీయ తత్వ దర్శన కేంద్రం శ్రీ క్షేత్రంలో కొలువై ఉన్న అష్టలక్ష్మి సమేత ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సీతారాములకు విశేష పంచామృత అభిషేకాలు గావించారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్తలు దుర్గా బాలాజీ, ఉమాదేవి దంపతులు, రమణమూర్తి, శ్రీదేవి దంపతులు పాల్గొన్నారు.

# కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణోత్సవం

**- వసంత నవరాత్రి మహోత్సవాలలో అనుదినం సతీసమేతంగా పాల్గొన్న ప్రముఖ న్యాయవాది ఉప్పలపాటి రమేష్ రాజు - సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వీనుల విందుగా వీక్షించిన వందలాది మంది భక్తజనులు - కళ్యాణోత్సవానికి పరవశించిన ప్రకృతి, ఉరుములతో - మంగళ వాయిద్యాలను, చిటపట చినుకులతో - అక్షతలను స్వామివారి కళ్యాణోత్సవానికి తన వంతుగా సమర్పించుకుంది**









**గజపతినగరం, (రాజధాని వార్తలు):** గజపతినగరం దిగువ వీధిలో ఉన్న దేవాలయాల సముదాయంలో గల శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థానంలో ఆలయ ప్రధాన అర్చకులు బృందావనం వెంకట రాఘవాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్ఛారణల మధ్య వసంత నవరాత్రి మహోత్సవాలలో భాగంగా శుక్రవారం నాడు సీతారాముల కల్యాణోత్సవం కన్నుల పండుగగా జరిగింది. అభిజిత్ లగ్నంలో జరిగిన సీతారాముల కళ్యాణంలో ఉప్పలపాటి రమేష్ రాజు – రమాదేవి దంపతులు, వడలి నాగ వెంకట మహాదేవ శ్రీనివాస్ – బాలా త్రిపురసుందరి దంపతులు పాల్గొన్నారు. వసంత నవరాత్రి మహోత్సవాలలో అనుదినం ఉప్పలపాటి రమేష్ రాజు సతీసమేతంగా భక్తిశ్రద్ధలతో పాల్గొనడం విశిష్టతను సంతరించుకుంది. తెలుగు సంవత్సరాది ఉగాది రోజున వసంత నవరాత్రి మహోత్సవాలకు అగ్ని ప్రతిష్టతో అంకురార్పణ జరిగింది. శుక్రవారం ఉదయం లక్ష్మీ అమ్మవారికి సహస్ర కుంకుమార్చన, సాయంత్రం విష్ణు సహస్ర నామ పారాయణం లక్ష్మీ హవనం జరిగాయి. శనివారం నాడు సీతారామ స్వామి సహస్ర నామ అర్చన, విష్ణు సహస్రనామ పారాయణం, రామ గాయత్రీ హోమం, ఆదివారం నాడు సూర్య నమస్కారములు, విష్ణు సహస్రనామ పారాయణం నిత్య హోమాలు, సోమవారం నాడు సుదర్శన హోమం విష్ణు సహస్రనామ పారాయణం, మంగళవారం నాడు దాశ ఆంజనేయ స్వామి వారి సహస్ర సింధూర అర్చన, నాగవల్లీ దళార్చన, నిత్య హోమాలు జరిగాయి. బుధవారం నాడు అష్టోత్తర శత కలశాభిషేకం, రామ గాయత్రీ హోమం, లక్ష్మీవారం నాడు నిత్య అర్చన, సరస్వతీ దేవత హోమం, శ్రీరామనవమి నాడు ఉదయం 8 గంటలకు మహా పూర్ణాహుతి, 9 గంటలకు సీతారామస్వామి సారి సమర్పణ, 10 గంటలకు సీతారామస్వామి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభించబడ్డాయి. శ్రీనివాస ఆచార్యులు కళ్యాణ విశిష్టతను వివరిస్తూ సీతారాముల కళ్యాణ కార్యక్రమం జరిపించారు. సీతారాముల కళ్యాణ ఉత్సవంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాదిగా భక్తులు పాల్గొని కన్నుల పండుగగా కళ్యాణాన్ని తిలకించారు. కళ్యాణ మహోత్సవం అనంతరం వేద పండితులు కళ్యాణాక్షతలతో భక్తులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. కళ్యాణ ఉత్సవంలో పాల్గొన్న భక్తులందరికీ నిర్వాహకులు అన్న సమారాధన ఏర్పాటు చేశారు. అదేవిధంగా నియోజకవర్గంలో గల అన్ని గ్రామాలలో శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేద పండితులు ముద్దు శర్మ, మురళీ ప్రసాద శర్మ, కందాల కృష్ణ మురారి, కందాల రమా విహారి, ఆలయ కార్య నిర్వహణ అధికారి కరి శ్రీరామ్ హోమాలు, రామాయణ పారాయణం భక్తిశ్రద్ధలతో జరిపించారు. కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ప్రముఖులు, భక్తజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు.. అన్నదానానికి ఆర్థిక సాయం



**విజయనగరం, హుకుంపేట, (రాజధాని వార్తలు):** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక హుకుంపేటలోని శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 'చిన్న శ్రీను సోల్జర్స్' ఉపాధ్యక్షుడు తోట వాసు ఆలయ కమిటీకి అన్నదాన కార్యక్రమం నిమిత్తం 5 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు.

**కుటుంబ సభ్యుల పేరున పూజలు:**

తోట వాసు తన అన్నయ్య, ప్రముఖ నాయకులు మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను), వదిన మజ్జి పుష్పాంజలి, వారి కుమార్తె (చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు) సిరమ్మ, మరియు అల్లుడు (నెల్లిమర్ల నియోజకవర్గ వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షులు) ప్రదీప్ నాయుడు పేరు మీద స్వామివారికి ప్రత్యేక అర్చనలు, పూజలు నిర్వహించారు. వారి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, లోకకళ్యాణం జరగాలని కోరుతూ ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భద్రాదిలో కన్నుల పండుగగా సీతారాముల కళ్యాణం

**- రాములోరికి పట్టు వస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు**







**భద్రాచలం, (రాజధాని వార్తలు):** శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో సీతారాముల కళ్యాణం మహోత్సవం శనివారం అట్టహాసంగా జరిగింది. శ్రీరామ మహాపట్టాభిషేకం కోసం భద్రాది ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు మిథిలా స్టేడియంలో శిల్ప కళాశోభిత కళ్యాణ వేదికపై సీతారాముల పరిణయ వేదికను, తిలకించేందుకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి భక్తులు భారీగా భద్రాదికి చేరుకుంటున్నారు. దక్షిణ అయోధ్యగా పేరొందిన భద్రాచలం శ్రీసీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో కల్యాణ బ్రహ్మోత్సవాలు అట్ట హాసంగా సాగుతున్నాయి. సీతారాముల కల్యాణానికి ఆధ్యాత్మికత ఉట్టిపడేలా..భక్తకోటి మురిసేలా ఘనంగా ఏర్పాట్లు చేశారు. రాములోరి కల్యాణ ఘట్టాన్ని ప్రత్యక్షంగా కన్నులారా వీక్షించి తరించేందుకు భక్తకోటి పెద్దఎత్తున తరలి వస్తున్నారు.సీతారాముల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. సీతారాముల కల్యాణానికి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, దంపతులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. ఈ వేడుకకు తెలుగు రాష్ట్రాలతోపాటు దేశం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరవుతున్నారు. నవమి ఉత్సవాల్లో భాగంగా ఆలయ పండితులు ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించారు. శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవాల్లో ఎదుర్కోలు అత్యంత కీలకమైన ఘట్టం. పెళ్లికి ముందు సీతారాములను ఎదురెదురుగా ఉంచి, ఇరు పక్షాల వారు పసుపు, కుంకుమలు, తాంబూ లాలు మార్చుకుంటూ, భక్తిశ్రద్ధలతో భజనలు చేశారు. కల్యాణ వేదికైన మిథిలా ప్రాంగణాన్ని సీతమ్మ పుట్టినిల్లయిన మిథిలా నగరంగా.. పక్కనున్న వైకుంఠ క్షేత్రం రామయ్య వెలసిన ప్రాంతంగా భావిస్తారు. అలాగే.. అర్చకులు భగవంతుని వంశ క్రమాన్ని, గోత్ర నామాలను చదువుతూ పెళ్లికి ముందు వధూవరుల పక్షాన వాదోపవాదాలు చేసుకునే ఈ ఎదుర్కోలు ఘట్టం అత్యంత ఆసక్తికరంగా సాగింది. ఇదిలా వుంటే, శ్రీరామ నవమి సందర్భంగా భద్రాచలంలో పర్యటించనున్న సీఎం రేవంత్రెడ్డి ఉదయం 11 గంటలకు రామాలయ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారు. రూ.351 కోట్లతో మొదటి విడత పనులకు శంకుస్థాపన చేయనున్నారు. ఇప్పటికే రామాలయ అభివృద్ధికి రూ.586 కోట్లతో బృహత్తర ప్రణాళిక రూపొందించింది రాష్ట్ర ప్రభుత్వం. మొదటి దశ పనులను రూ.351 కోట్లతో చేపట్టేందుకు పరిపాలనాపరమైన అనుమతులు మంజూరు చేసింది. సీతారాముల కళ్యాణ మహోత్సవంలో మంత్రులు ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు అనేకమంది హాజరయ్యారు.

# రామతీర్థంలో వైభవంగా శ్రీరామనవమి వేడుకలు

**- కనుల పండువగా సీతారాముల కళ్యాణం**

**- పట్టువస్త్రాలను సమర్పించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్**








**రామతీర్థం, (విజయనగరం), (రాజధాని వార్తలు):** విజయనగరం జిల్లాలోని చారిత్రాత్మక పుణ్యక్షేత్రం రామతీర్థం నీలాచల కొండవద్ద వెలసిన సీతారామచంద్ర స్వామివారి సన్నిధిలో శ్రీరామనవమి పర్వదిన వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. 'ఉత్తర అయోధ్య'గా పేరుగాంచిన ఈ క్షేత్రంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని వీక్షించేందుకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్, ఎన్నారై సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హాజరై, స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం నుంచే వేలాదిగా తరలి వచ్చిన భక్తుల మధ్య, వేద పండితుల మంత్రోచ్చారణలతో అభిషేకాలు, అర్చనలు శాస్త్రోక్తంగా జరిగాయి. అనంతరం నిర్వహించిన సీతారాముల కల్యాణ మహోత్సవం భక్తులకు కనులపండువగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ.. శ్రీరామనవమి పర్వదినం సమాజానికి ధర్మం, న్యాయం, సత్యం వంటి విలువలను గుర్తు చేస్తుందని అన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా దర్శనం మరియు కల్యాణ వీక్షణ కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలో శాసన మండలి ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కుటుంబ సమేతంగా శ్రీరాముని కళ్యాణానికి విచ్చేసి పట్టు వస్త్రాలు సమర్పించారు. నెల్లిమర్ల శాసనసభ్యురాలు లోకం నాగమాధవి దంపతులు, ఎమ్మెల్సీలు గాదే శ్రీనివాసులు నాయుడు, పెనుమత్స సూర్యనారాయణ రాజు, సింహాచలం దేవస్థానం ఈవో జల్లేపల్లి వెంకటరావు, ఎస్పీ ఏ.ఆర్. దామోదర్ దంపతులు, ఇతర ప్రజాప్రతినిధులు మరియు అధికారులు పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం దేవస్థానం, పోలీస్ యంత్రాంగం తాగునీరు, ప్రసాదం, వైద్య సదుపాయాలు మరియు భద్రతా ఏర్పాట్లను సమర్థవంతంగా నిర్వహించడంతో వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

# రామ నారాయణంలో సీతారాములకు పంచామృతాభిషేకాలు



**విజయనగరం, (రాజధాని వార్తలు):** ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణ శ్రీమద్రామాయణ ప్రాంగణంలో శ్రీరామనవమి పర్వతనాన్ని పురస్కరించుకుని సీతారాములకు పంచామృత అభిషేకాలు గావించారు. శ్రీరామ నామం రక్షణ కవచం శ్రీరామ మంత్రం అభయ హస్తం శ్రీరామచంద్రుడి సద్గుణాలు సదా ఆచరణీయం శ్రీరాముడి వ్యక్తిత్వం ప్రతీ వ్యక్తికి ఆదర్శనీయం రామాయణం భారతీయ సంస్కృతీ, సనాతన ధర్మ ప్రతిరూపం, దీని మౌలిక తత్వాలు, ధర్మ, జ్ఞానాలను శ్రీ మద్రామాయణం ఆవిష్కరిస్తోంది. నేడు ఆ జగదభిరాముడు ఇలపై పుట్టిన రోజు..ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణం శ్రీమద్రామాయణ ప్రాంగణంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని సీతారాములకు వేదమంత్రాల నడుమ దేవాలయం అర్చకులు పంచామృత అభిషేకాలు గావించారు.

# సంపాదకీయం

## నేతన్నల లోగిళ్లలో వెలుగులు

కూటమి ప్రభుత్వ ప్రోత్సాహంతో రాష్ట్రంలో చేనేత రంగం అభివృద్ధిపథంలో దూసుకెళుతోంది. 'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి' పథకం కింద రాష్ట్రానికి వచ్చిన 10 అవార్డులలో 4 అవార్డులు చేనేత రంగానికే దక్కడం విశేషం. కూటమి ప్రభుత్వ లక్ష్యం ఒక్కటే.. చేనేత కుటుంబాలు గౌరవమైన, ఆర్థిక భరోసాతో కూడిన జీవనం సాగించడం. ఇందుకోసం ఎన్ని కోట్లయినా వెచ్చించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సంసిద్ధంగా ఉన్నారు. చేనేత అంటే కేవలం వస్త్రమే కాదు.. లక్షల కుటుంబాలతో పెనవేసుకుపోయిన పోగు బంధం. భారతీయ సంస్కృతి, సంప్రదాయాల్లో ఓ భాగం. దేశంలో వ్యవసాయం తరువాత ఎక్కువ మంది ఆధారపడేది చేనేత రంగం పైనే. ముఖ్యంగా భారత స్వాతంత్ర్య పోరాటంలో భాగంగా స్వదేశీ ఉద్యమం తరువాత చేనేత, ఖాదీ వస్త్రధారణ దేశ ప్రజల్లో నిత్యకృత్యమైపోయింది. ఇంతటి కీలకమైన రంగంలో ఆంధ్రప్రదేశ్ నుంచి అయిదు లక్షల కుటుంబాలకు పైగా ఉపాధి పొందుతున్నాయి. అందుకే, టీడీపీ ప్రభుత్వం నాటి నుంచీ చేనేత పరిశ్రమ అభివృద్ధికి పెద్దపీట వేస్తూ వస్తోంది. ఆనాడు అన్న ఎన్టీఆర్ 'కూడు-గూడు-గుడ్డ' నినాదంతో చేనేత రంగానికి అండగా నిలిచారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేనేత రంగ అభివృద్ధికి ఎన్నో ప్రణాళికలు రూపొందిస్తూ వస్తున్నారు. నూతన టెక్స్టైల్స్ పాలసీలు అమలుచేయడం, మెగా క్లస్టర్లు, టెక్స్టైల్స్ పార్కులు ఏర్పాటు చేయడంతో పాటు నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగేలా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. 2014-19 మధ్య రాష్ట్రంలో చేనేత రంగానికి స్వర్ణయుగం. త్రిఫ్ట్ పథకాన్ని అమలు చేసి, ప్రభుత్వం అందించే వాటాను పెంచారు. పవర్ టారిఫ్‌లో 50శాతం రాయితీ ఇచ్చారు. 2014-19లో రూ.50.15 కోట్లతో 54 క్లస్టర్లు ఏర్పాటు చేశారు. ఆ తరవాత, 2024లో చంద్రబాబు నేతృత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం కూడా చేనేతలకు మరోసారి అండగా నిలిచింది. ఆయన దిశా నిర్దేశంలో అధికారులతో కలిసి చేనేత, జౌళిశాఖ మంత్రిగా ఎన్నో పథకాలు రూపొందించాను. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కింద 92,724 మంది నేతన్నలకు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పింఛను మొత్తం పెంచాం. చేనేత కార్మికులకు త్రిఫ్ట్ ఫండ్ పథకం కింద ప్రభుత్వ వాటాను 8 నుంచి 16 శాతానికి పెంచాం. ఈ పథకం కింద ప్రతి బడ్జెట్‌లోనూ రూ.5 కోట్ల చొప్పున కేటాయిస్తూ వస్తున్నాం. క్యాష్ క్రెడిట్ పథకం కింద సహకార సంఘాలకు బ్యాంకు రుణాలు అందజేస్తున్నాం. కూటమి ప్రభుత్వ ప్రోత్సాహంతో రాష్ట్రంలో చేనేత రంగం అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది. 'ఒక జిల్లా--ఒక ఉత్పత్తి' పథకం కింద రాష్ట్రానికి వచ్చిన 10 అవార్డులలో 4 అవార్డులు చేనేత రంగానికే దక్కడం విశేషం. ఆప్కోలో ఫోన్‌పే ద్వారా వస్త్రాలు కొనుగోలు, విధుల్లో పారదర్శకతకు ముఖాధారిత హాజరు, కొనుగోలు చేసిన వస్త్రాలకు కంప్యూటర్ బిల్లింగ్ వంటి సాంకేతికతలను ప్రవేశపెట్టాం. ఈ-కామర్స్ సంస్థల ద్వారా వినియోగదారుల ఇళ్లకు నేరుగా చేనేత వస్త్రాలను ఆప్కో ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నాం. ఆప్కోలో చేపట్టిన సంస్కరణలతో చేనేత అమ్మకాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఆప్కో చేపట్టిన సంస్కరణలు (డిజిటలైజేషన్)కు కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మక స్కోచ్ అవార్డు లభించింది. నేతన్నల కుటుంబాల్లో వెలుగులు నింపేలా కూటమి ప్రభుత్వం కీలకమైన ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుడుతోంది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఈ పథకాన్ని అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. మగ్గంపై నేసే నేతన్నలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ మగ్గాల నేతన్నలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయబోతున్నాం. ఈ పథకం ద్వారా ఏడాదికి మగ్గం నేతన్నలకు రూ.8,640లు, మరమగ్గం నేతన్నలకు రూ.21,600లు ఆదా అవుతుంది. 1,04,000 వరకూ చేనేత కుటుంబాలు ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి పొందుతాయి. ఈ పథకం అమలైతే నేతన్నలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందనడంలో సందేహం లేదు. 50 ఏళ్లు నిండిన చేనేతలకు రూ.4 వేల పింఛను ఇస్తున్నాం. 15శాతం రాయితీపై ముడి సరుకు రాయితీ పథకం అమలు చేస్తున్నాం. 2,640 మంది చేనేత కార్మికులకు ముద్ర పథకం కింద రూ.24.43 కోట్లు అందజేశాం. 2024 ఏప్రిల్ నుంచి 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు రూ.78.73 కోట్ల నగదు పరపతి సౌకర్యం కల్పించాం. నేతన్నల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. దీనిలో భాగంగా యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా నేతన్నల ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకుంటున్నాం. త్వరలోనే నేతన్న భరోసా పథకం కింద చేనేతలకు 25 వేల రూపాయల ఆర్థిక సాయం అందించనున్నాం. గత వైసీపీ ప్రభుత్వం కంటే అదనంగా వెయ్యి రూపాయలు ఇవ్వనున్నాం. రాష్ట్రంలో నేతన్నల ఆదాయంతో పాటు చేనేత ఉత్పత్తుల పెంపునకు జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ (ఎన్ఆర్ఎల్ఎం) కింద రూ.14 కోట్లతో చీరాల, ఎమ్మిగనూరు, రాజాం-పొందూరులలో క్లస్టర్లు ప్రతిపాదించాం. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్.హెచ్.డి.పి)లో భాగంగా ధర్మవరంలో రూ.38.31 కోట్లతో మెగా చేనేత క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నాం. పిఠాపురంలో రూ.15.01 కోట్లు, మంగళగిరిలో రూ.22.35 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టులు ఏర్పాటు చేయబోతున్నాం. రాష్ట్రంలో చిన్న క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం (ఎస్.సి.డి.పి)లో భాగంగా రూ.10.44 కోట్లతో పది క్లస్టర్లను మంజూరు చేశాం. సహాయక క్లస్టర్లతో పాటు ఇతర క్లస్టర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నాం. చేనేత రంగ అభివృద్ధి కోసం ముడి సరుకులపై సబ్సిడీ, త్రిఫ్ట్ ఫండ్ అందజేస్తూ, ఆధునిక డిజైన్లపై శిక్షణ అందిస్తున్నాం. ఆధునిక పనిముట్ల కొనుగోలుకు 90 శాతం వరకు సబ్సిడీ కల్పించడం ద్వారా కార్మికుల ఉత్పాదకతను పెంచుతున్నాం.

# నాడు మాట ఇచ్చారు నేడు నిలబెట్టుకున్నారు

**- నేడు రూ.6 కోట్లతో ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ - పూర్తి వసతులతో 200 స్టాల్స్ ఏర్పాటుకు సన్నాహాలు - దేశంలో ప్రధాన నగరాలు చూసే విధంగా జైల్ రోడ్డు ఫుడ్ కోర్ట్ - పేదలకు అండగా కూటమి ప్రభుత్వం ఎప్పుడు నిలుస్తుంది : దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నం జైల్ రోడ్‌లోని ఫుట్ కోర్టు తొలగింపులు జరిగినప్పుడు చిరువర్తకులకు అండగా నిలిచి, మళ్లీ ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసి ఉపాధి కల్పిస్తానని మాట ఇచ్చిన దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తన మాటను నిలబెట్టుకున్నారు. ఫుడ్ కోర్టు వ్యాపారస్తులకు ఇచ్చిన హామీ మేరకు సోమవారం జైల్ రోడ్లో ఫుడ్ కోర్ట్ ఏర్పాటుకు రూ. 6 కోట్ల నిధులతో శంకుస్థాపన చేశారు. నాడు మాట ఇచ్చి నేడు మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ ఔనత్యానికి ఫుడ్ కోర్ట్ వ్యాపారులు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ సెంట్రల్ పార్క్ వద్ద సుమారు 6 కోట్లతో అత్యాధునిక వసతులతో కూడిన ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. గతంలో ఉన్న ఒకవైపు కాకుండా మూడు వైపులా దాదాపు 200 షాపులతో దేశంలో ప్రధాన నగరాలు అన్ని ఇటువైపు చూసే విధంగా నిర్మాణం జరుగుతుందన్నారు. ఫుట్ కోర్టు పెట్టడం వల్ల పేదలు రాత్రి ఉద్యోగాలు చేసే వారికి రాత్రి 12 గంటల వరకు ఇబ్బంది లేకుండా మంచి ఆహారం లభ్యమవుతుందన్నారు. కొంతమంది వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా చేసిన కార్యకలాపాల వల్ల ఫుడ్ కోర్టు తీయాల్సి వచ్చింది, ఇప్పుడు అలా కాకుండా జీవీఎంసీ అధికారుల పర్యవే క్షణలో పకడ్బందీగా నిర్వహించేలా చర్యలు చేపట్టామన్నారు. అధికారులే అర్హులమే నిర్ణయించి ఎవరికీ రెండు మూడు షాపులు లేకుండా పారదర్శకంగా చిరువర్తకులకు కేటాయిస్తారని తెలిపారు. పేదలు సామా జికంగా ఆర్థికంగా ఎదగడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమంలో భాగంగానే చిరువ ర్తులకు ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేసిందన్నారు. దీనికి వ్యాపారస్తులు కూడా సహకరించి సక్రమంగా తమ వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. రానున్న రోజుల్లో ఐదు లక్షల ఉద్యోగాలు విశాఖపట్నంకు రాబోతున్నాయని చెప్పారు. విశాఖపట్నం రాష్ట్రానికి ఒక గుండెకాయ ఉంటది కాబట్టి ఎలాంటి అభివృద్ధి అయినా ఇక్కడ నుంచి ప్రారంభమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జీవీఎంసీ అధికారులు, ఫుడ్ కోర్ట్ వర్తకులు పాల్గొన్నారు.

# విశాఖలో దారుణం

**- ప్రియురాలిని హతమార్చిన ప్రియుడు - ముక్కలు ముక్కలుగా నరికి ఫ్రిజ్‌లో పెట్టిన వైనం - పోలీసులకు లొంగిపోయిన నిందితుడు**



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నగరంలోని ఎల్‌వీ నగర్‌లో సభ్యసమాజం తల దించుకునే దారుణ ఘటన వెలుగు చూసింది. వివాహేతర సంబంధం ఓ నిండు ప్రాణాన్ని బలి తీసుకుంది. క్షణికావేశంలో ప్రియురాలిని హతమార్చిన ఓ నేవీ టెక్నీషియన్, ఆపై ఆమె మృతదేహాన్ని ముక్కలుగా నరికి ఫ్రిజ్‌లో దాచిన వైనం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. నౌకాదళంలో టెక్నీషియన్‌గా పనిచేస్తున్న రవీంద్ర (35) అనే వ్యక్తికి మౌనిక (29) అనే యువతితో పరిచయం ఏర్పడింది. అది కాస్తా వివా హేతర సంబంధానికి దారి తీసింది. రవీంద్ర భార్య ఇటీవల పుట్టింటికి వెళ్లడంతో, ఆదివారం రాత్రి అతను మౌనికను తన ఫ్లాట్‌కు పిలిపించుకున్నాడు. ఈ క్రమంలో ఇద్దరి మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఆగ్రహంతో ఊగిపోయిన రవీంద్ర ఆమెను దారుణంగా హత్య చేశాడు. అనంతరం సాక్ష్యాధారాలను రూపుమాపే ప్రయత్నంలో భాగంగా మృతదేహాన్ని చిన్న చిన్న ముక్కలుగా కోసి ఫ్రిజ్‌లో భద్రపరిచాడు. ఘటన జరిగిన తర్వాత భయాందోళనకు గురైన నిందితుడు రవీంద్ర నేరుగా పోలీసు స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు. తన నేరాన్ని అంగీకరించడంతో పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ఫ్రిజ్‌లో ఉన్న మృతదేహ భాగాలను స్వాధీనం చేసుకున్నప్పటికీ, మౌనిక తల కనిపించకపోవడంతో పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. ఈ మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.

# నకిలీ నేవల్ అధికారిగా నటించి ప్రజలను మోసం చేసిన వ్యక్తికి 12 సంవత్సరాల జైలు శిక్ష

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** నేవల్ అధికారిగా నకిలీగా నటిస్తూ పలువురు అమాయకులను మోసం చేసి డబ్బులు వసూలు చేసిన నిందితుడు గాడి సత్య సూర్య చలపతి రావు శశికాంత్‌కు గాజువాకలోని అదనపు చీఫ్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ శ్రీమతి శ్రీలక్ష్మికి 12 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధిం చారు. పోలీసుల వివరాల ప్రకారం, నిందితుడు నేవీ యూనిఫాం ధరించి తనను నేవల్ అధికారిగా పరిచయం చేసుకుంటూ, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానని నమ్మబలికి పలువురు బాధితుల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఈ క్రమంలో నకిలీ ఐడీ కార్డులు, అపాయింట్మెంట్ ఆర్డర్లు తయారు చేసి మోసాలకు పాల్పడ్డాడు. ఈ మేరకు 2016 సంవత్సరంలో న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నం.13/2016 కింద ఐపిసి సెక్షన్లు 419, 420, 468, 471 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు విచారణకు హాజరు కాకపోవడంతో 2017 సంవత్సరంలో నిందితుడిపై నాన్-బెయిలబుల్ వారెంట్ జారీ చేయబడింది. అనంతరం నిందితుడు పరారీలో కొనసాగుతూ వచ్చాడు. చివరకు 2025 డిసెంబర్ నెలలో న్యూపోర్ట్ పోలీసులు నిందితుడిని హైదరాబాద్‌లో అరెస్ట్ చేసి గౌరవనీయ కోర్టులో హాజరు పరచగా, కోర్టు రిమాండ్ విధించింది. అప్పటి నుండి నిందితుడికి బెయిల్ మంజూరు కాకుండా విచారణ కొనసాగించబడింది. కేసులో సాక్ష్యాధారాలు, బాధితుల వాంగ్మూలాలు మరియు స్వాధీనం చేసుకున్న నకిలీ పత్రాల ఆధారంగా నిందితుడిపై అభియోగాలు రుజువయ్యాయి. దీంతో గౌరవనీయ న్యాయస్థానం నిందితుడిని దోషిగా తేల్చి 12 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.30,000/- జరిమానా విధించి, బాధితులకు మొత్తం రూ.18,60,000/- పరిహారం చెల్లించాల్సిందిగా ఆదేశించింది. ఈ కేసును సమర్థవంతంగా దర్యాప్తు చేసిన న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ సిబ్బంది, దర్యాప్తు అధికారి మరియు ప్రాసిక్యూషన్ అధికారులను విశాఖపట్నం నగర పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు.




# సత్తెమ్మ అమ్మవారి భారీ అన్నదానం



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** వసంత నవరాత్రి మహోత్సవాలు ముగింపు పురస్కరించుకుని సామర్లకోట పాత్రుల వీధిలో ఉన్న సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయం వద్ద సోమవారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని వైయస్సార్సీపి రాష్ట్ర అయ్యరక విభాగం అధ్యక్షులు ఆవాల లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న లక్ష్మీ నారాయణ సత్తెమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా అన్నదానంలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పెదిరెడ్ల కృష్ణ, బడుగు ప్రసాద్, కర్రీ నారాయణ, కర్రీ ఉమామహేశ్వరరావు, పెద్దిరెడ్ల తిరుమలేష్, ఎలిశెట్టి శివాజీ, కర్రీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 4న "రన్ ఫర్ జీసస్" ప్రదర్శన




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట మండల పాస్టర్ అసోసియేషన్ నిర్వహించు "రన్ ఫర్ జీసస్" కార్యక్రమాన్ని క్రైస్తవ ప్రజలు విజయవంతం చెయ్యాలని సామర్లకోట మండల పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్సులు పాస్టర్ ఎ చంటి, డా.పి ఆనంద్ బాబులు అన్నారు. సోమవారం "రన్ ఫర్ జీసస్" కార్యక్రమానికి సంభందించి బ్యానర్లు, జెండాల ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ శుభ శుక్రవారం ఈస్టర్ ఆదివారంకు మధ్య వచ్చే పరిశుద్ధ శనివారం ఏప్రిల్ 4వ తేదీ కావడంతో శనివారం ఉదయం 6 గంటలకు స్థానిక సిపిఎం హైస్కూల్ గ్రౌండ్ నుండి రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ప్రారంభమవుతున్నట్టు చెప్పారు. బ్రౌన్ ప్లాట్ సెంటర్ పాత పోలీస్ స్టేషన్ సెంటర్ మీదుగా బుధవారపు సంత మార్కెట్, పెన్షన్ లైన్ మీదుగా మెహర్ కాంప్లెక్స్‌కి చేరుకొని అక్కడి నుంచి పెద్దాపురం రోడ్లో మఠం సెంటర్ మీదగా స్టేషన్ సెంటర్, రైల్వే స్టేషన్ వరకు వెళ్లి తిరిగి గాంధీ బొమ్మ సెంటర్, బాళ్ల మార్కెట్ సెంటర్ మీదుగా ఈ రన్ ఫర్ జీసస్ ప్రదర్శన కొనసాగి పాత పోలీస్ స్టేషన్ సెంటర్ వద్ద ఉన్న ఆంధ్ర జూబ్లీ బాప్టిస్ట్ చర్చిలో కార్యక్రమం ముగిస్తుందన్నారు.కావున సామర్లకోట మండలంలోని క్రైస్తవ ప్రజలు, నాయకులు ఈ కార్యక్రమములో పాల్గొని విజయవంతం చెయ్యాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పాస్టర్ అసోసియేషన్ నాయకులు ఏ స్టీవెన్ కింగ్, ట్రెజరర్ బిషప్ ఎం రాజేష్ కుమార్, అడ్వైజర్స్ బిషప్ టీ బ్లెస్సింగ్, డాక్టర్ వి జాన్, జాయింట్ సెక్రెటరీ ఏ పీటర్, పి ప్రభుదాస్, బిషప్ ఇమ్మానుయేల్ పాల్, బి సత్యానందం, ఎం రాజు క్రైస్తవ నాయకులు పాల్గొన్నారు.

# పేద ప్రజల అభ్యున్నతే పీ ఫోర్ ప్రధాన లక్ష్యం




**సామర్లకోట, (రాజధాని వార్తలు):** పేద ప్రజల అభివృద్ధి అభ్యున్నతి ఫీ ఫోర్ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని, అందుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప కోరారు. సోమవారం సాయంత్రం సామర్లకోట రైతు భవనంలో పెద్దాపురం ఆర్డీవో ఎన్ శ్రీధర్ అధ్యక్షతన నిర్వహించిన పి 4 తొలి వార్షికోత్సవ సమావేశములో ఎమ్మెల్యే చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామిలు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బంగారు కుటుంబాల పేరుతో పేదల అభివృద్ధి కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే చినరాజప్ప వివరించారు. డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నిరంతరం రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమానికే కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముందుగా ఎమ్మెల్యే చినరాజప్ప, డిసిసిబి చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు జ్యోతి ప్రజ్వలన చేశారు. పెద్దాపురం నియోజకవర్గంలో పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తున్న లలిత ఇంట్రెస్ట్ అధినేత మట్టే అదీష్, పట్టాభి ఆగ్రో ఫుడ్స్ అధినేత శ్రీకృష్ణారావులను ప్రశంస పత్రాలతో అభినందిస్తూ, ఎమ్మెల్యే చినరాజప్ప ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్, ఎంపీడీవోలు కాదా హిమామహేశ్వరి, కెవి సూర్యనారాయణ, తాసిల్దార్ కొవ్వూరి చంద్రశేఖర్ రెడ్డి, కూటమి నాయకులు రాజా సూరిబాబు రాజు,మట్టే శ్రీనివా సరావు, ముసిరెడ్డి శ్రీరాములు, అడబాల కుమార స్వామి, బడుగు శ్రీకాంత్, కంటే జగదీష్ మోహన్, సరోజ వాసు, నూనె రామారావు, తోటకూర శ్రీనివాస్, బలుసు వాసు, తాతపూడి కృష్ణబాబు, స్థానిక నేతలు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# పవన్ ఉస్తాద్.. ఆ క్లబ్‌లోకి చేరకపోయినట్లేనా?



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ రీసెంట్‌గా రిలీజ్ అవ్వగా.. ఆ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ముఖ్యంగా గబ్బర్ సింగ్ మూవీ బ్లాక్ బస్టర్ తర్వాత దర్శకుడు హరీష్ శంకర్‌తో మరోసారి పవన్ వర్క్ చేయడం అభిమానుల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. అయితే ఆ అంచనాలకు తగ్గ ఫలితాన్ని ఉస్తాద్ బాక్సాఫీస్ వద్ద సాధించలేకపోయింది. మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఆ చిత్రం ఓపెనింగ్స్ బాగానే సాధించినప్పటికీ, ఆ తర్వాత కలెక్షన్లు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. ఇప్పుడు థియేటర్లలో రెండు వారాలు పూర్తయ్యేలోపు సినిమా రన్ దాదాపు ముగిసే పరిస్థితికి చేరుకుంది. కంటెంట్ పరంగా వీక్‌గా ఉండటం, కథలో కొత్తదనం లేకపోవడం ప్రధాన కారణాలుగా అంతా చెబుతున్నారు. అయితే ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ కనీసం రూ.100 కోట్ల మార్క్ దాటుతుందనే అంచనాలు ఉన్నప్పటికీ, ఇప్పటివరకు సుమారు రూ.92 కోట్ల గ్రాస్ వసూళ్లకే పరిమితమైందని సమాచారం. ఆదివారం రోజు కేవలం రూ.1.03 కోట్ల నెట్ వసూళ్ల మాత్రమే నమోదు కావడం, సోమవారం నాటికి అవి మరింత పడిపోవడం గమనార్హం. ముఖ్యంగా అర్బన్ సెంటర్లు, మల్టీప్లెక్సుల్లో సినిమా ప్రభావం చాలా తక్కువగా కనిపించింది. అదే సమయంలో బాలీవుడ్ యాక్షన్ చిత్రం ధురంధర్: ది రివెంజ్ మూవీ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుండడం కూడా ఉస్తాద్ భగత్ సింగ్ కలెక్షన్లపై ప్రతికూల ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. అయితే పాత మాస్ ఫార్ములా సన్నివేశాలు ఎక్కువగా ఉండటంతో ప్రేక్షకులు ఆశించినంతగా స్పందించలేకపోయారు. హరీశ్ శంకర్ తన స్టైల్‌లో మాస్ ఎలిమెంట్స్‌పై ఎక్కువ దృష్టి పెట్టినప్పటికీ, ప్రస్తుత ప్రేక్షకుల అభిరుచులకు తగ్గట్టు కంటెంట్ లేకపోవడం మైనస్‌గా మారింది. ఫ్యాన్స్‌కు కొంతవరకు ఎంటర్టైన్మెంట్ ఇచ్చినా, సాధారణ ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో సినిమా విఫలమైందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆ చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై రవిశంకర్ నిర్మించారు. శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటించారు. అలాగే పార్తిబన్, అశుతోష్ రాణా, నవాబ్ షా, గౌతమి, రాజీవ్ కనకాల, చమ్మక్ చంద్ర, పోసాని కృష్ణమురళి, రావు రమేష్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. సంగీతాన్ని దేవిశ్రీ ప్రసాద్ అందించగా, బ్యాక్ గ్రౌండ్ స్కోర్‌ను తమన్ సమకూర్చారు. ఏదేమైనా భారీ అంచనాల మధ్య విడుదలైన ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ బాక్సాఫీస్ వద్ద ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. పవన్ కళ్యాణ్ రేంజ్‌కు తగ్గ రికార్డులు నమోదు చేయడంలో విఫలమవడంతో, ఆ సినిమా రూ.100 కోట్ల క్లబ్‌లో చేరుతుందా అన్న ఆశ నెరవేరినట్లు కనిపించడం లేదు. ఇకపై వచ్చే ప్రాజెక్టులతో పవన్ కళ్యాణ్ తిరిగి స్ట్రాంగ్‌గా రీబౌండ్ అవుతారా అన్నది వేచి చూడాలి.

# భార్య కోసం భలే ప్లాన్ చేసిన దళపతి విజయ్?



కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ టీవీకే పార్టీని స్థాపించి తమిళనాడు రాజకీయాల్లోకి ప్రవేశించారు. ఏప్రిల్‌లో జరగనున్న ఎన్నికల్లో భారీ స్థాయిలో బరిలోకి దిగుతున్నారు. తమిళనాట తిరుగులేని రాజకీయ శక్తిగా ఎదిగే అవకాశం ఉండటంతో రానున్న రోజుల్లో విజయ్ కింగ్ మేకర్ అవుతాడని, తమిళ రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తాడని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్న వేళ విజయ్ వైఫ్ సంగీత విడాకులు కోరుతే కోర్టు మెట్లెక్కడం సంచలనంగా మారింది. చెన్నై సమీపంలోని చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టులో సంగీత విడాకులు కోరుతూ పిటీషన్ దాఖలు చేయడంతో తమిళ రాజకీయాలు రసవత్తర మలుపు తిరిగాయి. అంతే కాకుండా విడాకుల కేసు విచారణ పూర్తయ్యే వరకు తనని విజయ్ నివాసంలోనే ఉండేలా అనుమతి ఇవ్వాలని మరో పిటీషన్ దాఖలు చేయడం చర్చనీయాంశంగా మారింది. దీంతో సంగీత విడాకుల కేసుని ఆయుధంగా చేసుకుని విజయ్‌ని ఇరుకున పెట్టేందుకు అధికార, ప్రతి పక్షాలు విమర్శలు గుప్పించడం మొదలు పెట్టిన విషయం తెలిసిందే. దీనికి తోడు విజయ్ నటించిన చివరి సినిమా జన నాయగన్ సెన్సార్ వివాదంలో చిక్కుకుని ఇప్పటికీ రిలీజ్‌కు నోచుకోవడం లేదు. దీనికి తోడు త్రిషతో సంబంధాలు అంటూ రాష్ట్ర బీజేపీ నాయకుడు విమర్శలు చేయడం, ఆ విమర్శలకు బలాన్ని చేకూరుస్తూ విజయ్, త్రిష కలిసి చెన్నైలో జరిగిన ఓ నిర్మాత తనయుడి పెళ్లి రిసెప్షన్ వేడుకకు హాజరు కావడం తీవ్ర విమర్శలకు దారి తీసింది. దీనిపై ఇండస్ట్రీ వర్గాలే బాహాటంగా విమర్శలకు దిగడం తెలిసిందే. ఇదిలా ఉంటే తన నుంచి విడాకులు కోరిన భార్య సంగీత కోసం భరణం కింద, తనకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు తలెత్తొద్దని విజయ్ పక్కాగా ప్లాన్ చేసినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఫిక్స్‌డ్ డిపాజిట్‌ల మీద నెలకు రూ.49 లక్షలు వడ్డీ ఆమె చేతికి అందేలా విజయ్ ప్లాన్ చేశాడట. ఇండియన్ బ్యాంక్‌లో ఆమె పేరు మీద రూ.25 కోట్లు ఎఫ్‌డీ చేశాడట. అంతే కాకుండా రూ.40 కోట్లు యాక్సిస్ బ్యాంక్‌లో ఎఫ్‌డీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్‌లో రూ.20 కోట్ల ఎఫ్‌డీ చేయించాడట. అంతే కాకుండా సంగీతకు 391 సవరల బంగారం ఇచ్చేశాడట. ఇంత పక్కాగా సంగీత కోసం విజయ్ ప్లాన్ చేశాడని నెట్టింట ప్రచారం జరుగుతోంది. ఓవరాల్‌గా రూ.134 కోట్లు, 391 సవరల బంగారం భరణం కింద విజయ్ సంగీతకు ఇచ్చేశాడని కోలీవుడ్ టాక్. ఇదిలా ఉంటే ఇటీవల విజయ్ తన భార్యకు భరణం కింద రూ.200 కోట్లకు మించి ఇవ్వబోతున్నాడని, ఇప్పటికే దీనికి సంబంధించిన సెటిల్మెంట్ జరిగిందని ప్రచారం జరిగింది. ఆ ప్రచారాకి బ్రేక్ ఇస్తూ విజయ్ భార్య సంగీత విడాకుల కోసం చెంగల్పట్టు ఫ్యామిలీ కోర్టుని సంప్రదించి కేసు ఫైల్ చేయించడంతో అదంతా ప్రచారమేనని తేలిపోయింది. తాజాగా వైరల్ అవుతున్న వార్తల్లోనూ నిజమెంతన్నది తెలియాలంటే విడాకులకు సంబంధించిన ఫైనల్ హియరింగ్ పూర్తి కావాల్సిందే అనే కామెంట్‌లు వినిపిస్తున్నాయి.


# నన్నెవ్వరూ ఆపలేరు.. ట్రోల్స్‌కు నిహారిక స్ట్రెయిట్ ఆన్సర్




మెగా ఫ్యామిలీ నుంచి యాంకర్‌గా ప్రయాణం మొదలుపెట్టి, నేడు సక్సెస్‌ఫుల్ నిర్మాతగా రాణిస్తున్నారు నిహారిక కొణిదెల. తన పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ బ్యానర్‌పై విభిన్నమైన కథలను తెరకెక్కిస్తూ తనదైన ముద్ర వేస్తున్నారు. అయితే, ఆమె తీసుకునే ప్రతి నిర్ణయంపై ఇండస్ట్రీలో ఏదో ఒక విమర్శ వినిపిస్తూనే ఉంది. తాజాగా తను నిర్మించిన 'రాకాస' సినిమా ప్రీ-రిలీజ్ ఈవెంట్‌లో ఈ విమర్శలపై నిహారిక చాలా ఘాటుగా స్పందించారు. నెటిజన్లను ఆకట్టుకుంటున్న ఆ ఆసక్తికర విశేషాలు ఇప్పుడు చూద్దాం.. నిహారిక కొణిదెల నిర్మాతగా మారినప్పటి నుండి ఆమె అడుగులను ఎవరో ఒకరు ప్రశ్నిస్తూనే ఉన్నారు. 'రాకాస' ఈవెంట్‌లో ఆమె మాట్లాడుతూ తన ఆవేదనను, ధైర్యాన్ని ఒకేసారి బయటపెట్టారు. "నేను 'కమిటీ కుర్రాళ్ళు' చేసినప్పుడు 15 మంది కొత్తవాళ్లను ఎందుకు పరిచయం చేస్తున్నావు? తలనొప్పులు ఎందుకు? అని అడిగారు. తీరా అది హిట్ అయ్యాక, ఇప్పుడు విజువల్ ఎఫెక్ట్స్‌తో 'రాకాస' తీస్తుంటే.. మళ్ళీ పాత తరహా సినిమాలే చేయొచ్చు కదా అని అడుగుతున్నారు. నేనేం చేసినా నన్ను అనేవాళ్లు ఉంటారు, కానీ నేను నమ్మిన పని చేస్తూనే ఉంటా" అని గట్టిగా చెప్పారు. నిహారిక తన తదుపరి భారీ ప్రాజెక్ట్‌ను అన్నయ్య వరుణ్ తేజ్‌తో 'బరి' అనే పేరుతో నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. దీనిపై కూడా విమర్శలు వస్తున్నాయని ఆమె వెల్లడించారు. "చిన్నవాళ్లతో సినిమాలు చేయొచ్చు కదా, అప్పుడే అంత పెద్ద ప్రాజెక్ట్ ఎందుకు? ఫ్యామిలీ వాళ్లతో ఎందుకు చేస్తున్నావు?" అని కొందరు ప్రశ్నిస్తున్నారట. ఇక ఇలా ప్రతి విషయంలోనూ ఎదురవుతున్న అడ్డంకులను పక్కన పెట్టి, నిర్మాతగా తనకున్న విజన్‌తో ముందుకు సాగుతానని, ఎవరికీ భయపడే ప్రసక్తి లేదని ఆమె స్పష్టం చేశారు. ఇక సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన 'రాకాస' చిత్రం ఏప్రిల్ 3న థియేటర్లలోకి రానుంది. ఇది ఒక హారర్ కామెడీ విజువల్ వండర్‌గా తెరకెక్కింది. ఇప్పటికే విడుదలైన ట్రైలర్, సాంగ్స్ ప్రేక్షకుల్లో మంచి అంచనాలను పెంచాయి. విభిన్నమైన కథాంశాలను ఎంచుకోవడంలో నిహారికకు ఉన్న అభిరుచిని ఈ సినిమా మరోసారి నిరూపిస్తుందని చిత్ర యూనిట్ ధీమాగా ఉంది. ఇక విమర్శలను పక్కన పెట్టి కంటెంట్‌పై దృష్టి పెట్టే నిహారిక స్టైల్ ఈ సినిమాతో మరో విజయాన్ని అందుకుంటుందో లేదో చూడాలి. నిహారిక కొణిదెల కేవలం మెగా ఫ్యామిలీ ట్యాగ్‌తోనే కాకుండా, తన సొంత కష్టంతో నిర్మాతగా ఎదిగేందుకు ప్రయత్నిస్తున్నారు. యూట్యూబ్, ఓటీటీ నుంచి మొదలై నేడు భారీ బడ్జెట్ సినిమాల వరకు ఆమె ప్రయాణం ఎంతో మందికి స్ఫూర్తిదాయకం.

విమర్శకులు ఎన్ని మాటలన్నా, తన పని తాను చేసుకుంటూ పోతానన్న ఆమె క్లారిటీ చూస్తుంటే, భవిష్యత్తులో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ మరిన్ని సంచలనాలు సృష్టించడం ఖాయంగా కనిపిస్తోంది. 'రాకాస' బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తుందో మరికొన్ని రోజుల్లో తేలిపోనుంది..

# అరుదైన వినికిడి సమస్యతో బాధపడుతోన్న ప్రఖ్యాత గాయని!



సంగీత ప్రపంచంలో మధురమైన గాత్రంతో కొన్ని దశాబ్దాలుగా కోట్లాది మందిని అలరించిన దిగ్గజ గాయని అల్కా యాగ్నిక్. ప్రస్తుతం ఆమె క్లిష్టమైన ఆరోగ్య సమస్యను ఎదుర్కొంటున్నారు. గత కొంతకాలంగా ఆల్కా యాగ్నిక్ ఒక అరుదైన వినికిడి రుగ్మతతో పోరాడుతున్నట్లు స్వయంగా వెల్లడించారు. అకస్మాత్తుగా తలెత్తిన ఆరోగ్య సమస్య కారణంగా ఆల్కా తన సంగీత ప్రయాణానికి తాత్కాలికంగా విరామం ప్రకటించారు. అల్కా యాగ్నిక్ ఎదుర్కొంటున్న ఈ సమస్యను వైద్య భాషలో సెన్సోరీన్యూరల్ నర్వ్ హియరింగ్ లాస్ అని పిలుస్తారు. విమాన ప్రయాణం ముగించుకుని బయటకు వస్తోన్న సమయంలో ఆమెకు అకస్మాత్తుగా వినిపించకుండా పోయింది. తొలుత సాధారణ సమస్య అనుకున్నప్పటికీ వైద్య పరీక్షల అనంతరం ఇదొక అరుదైన వైరల్ అటాక్ వల్ల కలిగిన వినికిడి లోపమని నిర్ధారణ అయింది. అప్పటి నుండి ఆల్కా ఇబ్బంది పడుతున్నారు. అనారోగ్య కారణం వల్ల కొత్తగా ఎలాంటి పాటలు అంగీకరించడం లేదు. ఎంతో మంది సంగీత దర్శకులు ఇప్పటికీ పాటల కోసం సంప్రదిస్తున్నప్పటికీ ప్రస్తుత పరిస్థితిలో న్యాయం చేయలేననే ఉద్దేశంతో ఆమె వాటన్నింటినీ సున్నితంగా తిరస్కరిస్తున్నారు. వినికిడి లోపం అనేది ఒక గాయనిగా ఆమె వృత్తిపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నప్పటికీ ఎంతో ధైర్యంతో ఈ పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. ఆరోగ్యపరంగా ఇన్ని ఇబ్బందులు ఉన్నా ఈ ఏడాది భారత ప్రభుత్వం ఆమెను ప్రతిష్టాత్మకమైన పద్మ భూషణ్ పురస్కారంతో గౌరవించింది. ఈ గౌరవం ఆమెకు ఎంతో ఊరటనిచ్చినప్పటికీ తన గాత్రం మళ్లీ ఎప్పుడు యథాస్థితికి చేరుకుంటుందా అని ఎదురు చూస్తున్నారు. చివరిగా 2024లో విడుదలైన అమర్ సింగ్ చమ్కీలా చిత్రంలోని నరమ్ కాల్జా పాటలో వినిపించింది. అదే ఆమె చివరి పాట. ఈ గ్యాప్‌లో ఎన్నో అవకాశాలు వచ్చినా వదులుకున్నారు. దీంతో అల్కా యాగ్నిక్ త్వరగా కోలుకోవాలని యావత్ సంగీత ప్రపంచం కోరుకుంటోంది. అలాగే సంగీత ప్రియులకు ఓ విజ్ఞప్తి కూడా చేసారు. అతి పెద్ద శబ్దంతో కూడిన సంగీతం వినడం, నిరంతరం హెడ్‌ఫోన్స్ వాడటం వంటివి వినికిడి శక్తిపై ఎంతటి ప్రమాదాన్ని చూపుతాయో ఆమె తన అనుభవం ద్వారా హెచ్చరిక జారీ చేశారు.ఆల్కా యాగ్నిక్ త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో కోలుకుని మళ్లీ తన గాత్రంతో సంగీత ప్రియుల్ని అలరించాలని కోరుకుందాం. అల్కా యాగ్నిక్ హిందీతో పాటు తమిళం, మలయాళం, గుజరాతీ, బెంగాలీ, పంజాబీ, మరాఠీ, అస్సామీ, ఒడియా వంటి దాదాపు 25 భాషల్లో పాటలు పాడారు.

# శ్రీ సీతారాముల కళ్యాణ వేడుకలలో పాల్గొన్న మాజీ ఎంపీ అనురాధ





**అమలాపురం, (రాజధాని వార్తలు):** శ్రీరామనవమి వేడుకలలో భాగంగా అమలాపురం మాజీ ఎంపీ చింతా అనురాధ పలు ఆలయాలలో జరిగిన శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలలో పాల్గొని పూజలు నిర్వహించారు. అల్లవరం మండలం రెబ్బన పల్లిలోని రామాలయంలో శ్రీ సీతారాముల వారిని దర్శించుకు న్నారు.

అమలాపురం పట్టణ పరిధిలోని గోవ్వాలా వారి వీధిలోని రామా లయంలో జరిగిన సీతారాముల కళ్యాణ మహోత్స వంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఉప్పలగుప్తం పంచాయతీ పరిధిలోని ఏటి మెరక, పేరాయి చెరువు రామాలయాలలో జరిగిన శ్రీ సీతారాముల కల్యాణ మహోత్సవంలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బర్రె సీతా రత్నం, కొల్లు సుబ్బారాయుడు, కొల్లు వెంకటేశ్వరరావు, గువ్వాల రాజేష్, దొమ్మిటి రాము, సత్యం కాపు, అంబికా శ్రీను, పండు చిరంజీవి, పేయ్యల రమణ, పండు అంబేద్కర్ ధోనిపాటి వేణు, పండు సత్యనారాయణ, దుర్గాప్రసాద్, అయితాబతులు సత్యనారా యణ, కృష్ణమూర్తి, నాగబాబు, పండు పల్లంరాజు, వెంకటేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి ప్రసన్నకు శుభాకాంక్షలు



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ రేబాల గ్రామా కమిటీ అధ్యక్షులు పోశంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మరియు కమిటీ సభ్యులు శుక్రవారం మాజీ మంత్రి, వైసీపీ రాష్ట్ర పిఏసి సభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి నెల్లూరులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రసన్న కుమార్ రెడ్డి నూతన కమిటీ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేకానికి కృషి చేయాలని కమిటీ సభ్యులను సూచించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ గ్రామ నాయకులు చెర్లో సతీష్ రెడ్డి, పోశంరెడ్డి దయాకర్ రెడ్డి వల్లూరు అశోక్ రెడ్డి కోడూరు నిరంజన్ రెడ్డి పోతిరెడ్డి నాగ సుబ్బారెడ్డి ముమ్మిడి కృష్ణారెడ్డి కడవ రవికుమార్ అయ్యం సుబ్బారెడ్డి గుడి అశోక్ పిల్లమెట్ల శ్రీహరి, గంపల అంకయ్య కార్తీక మరియువైసీపీ నాయకులు గొల్లపల్లి విజయకుమార్ కలువ బాల శంకర్ రెడ్డి కాటంరెడ్డి నవీన్ రెడ్డి, కొండూరు లక్ష్మీనారాయణ రెడ్డ కవనగిరి శ్రీలత, దేవిరెడ్డి సాయిరెడ్డి, కమరగిరి ప్రసాద్, శ్రీమతి వద్దే సంపూర్ణమ్మ పలువురు ఉన్నారు.

# అరకు ఎంపి తనూజ రాణికి మాజీ మంత్రి ప్రసన్న ధన్యవాదాలు





**కోవూరు/ నెల్లూరు, (రాజధాని వార్తలు):** వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అరకు పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మా తనూజా రాణి అడిగిన వెంటనే స్పందించి ఆమె ఎంపి నిధుల నుండి రూ. 10 లక్షల రూపాయలతో కోవూరు నియోజకవర్గంలోని ఈ దిగువ పనులను మంజూరు చేసినందుకు కోవూరు నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలను మాజీ మంత్రి ప్రసన్న తెలిపారు. కొడవలూరు మండలం నార్తురాజుపాలెం గ్రామంలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు విడవలూరు మండలం చౌకచర్ల గ్రామ ఎస్టీ కాలనీలో సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ. 3 లక్షలు విడవలూరులోని దంపూరు గ్రామ ఎస్సీ కాలనీలో సైడ్ డ్రైన్ నిర్మాణానికి రూ.2 లక్షలను మంజూరు చెయ్యడం వలన ఈ ప్రాంత వైసీపీ నేతలు కూడా ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు.

# వానర రూపంలో సాక్షాత్తు ఆంజనేయస్వామి

## - ఆంజనేయ గుడిలో పెట్టిన ప్రసాదాన్ని తిని పూజ చేస్తున్న వానరుడు






**కోవూరు, (రాజధాని వార్తలు):** కోవూరు మండలంలోని పడుగుపాడు పంచాయతీలో గల శ్రీనివాసపురంకు చెందిన మిఠాయి బాబు దంపతులు స్థాపించిన అభయఆంజనేయ గుడి వద్ద శుక్రవారం శ్రీరామ నవమి రోజు ఇలాటి అద్భుతం జరగడం పట్ల స్థానికులు గుర్తించారు.

ప్రతిరోజు ఈ ఆలయ అధినేతలు పూజలు చేసి భక్తులకు ప్రసాదములను అందిస్తుంటారు. శ్రీరామ నవమికి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు నైవేద్యంలను పంపిణీ చేసారు.

# ఘనంగా శ్రీరామనవమి వేడుకలు

## - వాడవాడలా మిన్నంటిన సీతారాములోరి కళ్యాణ మహోత్సవం - ఉదయం నుండి ఆలయాలలో భక్తుల పూజలు



**అమలాపురం, (రాజధాని వార్తలు):** శ్రీరామనవమి వేడుకలు శుక్ర వారం వాడవాడలా ఘనంగా జరిగాయి. ఒకరోజు ముందుగానే స్వామి వారి ఆలయాలను పూ మాలలు, విద్యుత్ కాంతులతో ముస్తాబు చేసి దేదీప్యమానంగా అలంకరించారు. ప్రజలు పెద్ద సంఖ్యలో స్వామివారి ఆలయాలకు చేరుకుని భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. శ్రీరామనవమి వేడుకలను పురస్కరిం చుకుని రామాలయాల్లో వేద మంత్రోచ్ఛరణల మధ్య కన్నుల పండువగా రాముల వారి కల్యాణం నిర్వహించారు. భాజాభజం త్రీలు, వేదమంత్రాలు, ముత్యాల తలంబ్రాలతో సీతారాముల కళ్యాణం కమనీయంగా నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు రామాలయాల వద్దకు చేరుకుని స్వామివారి కళ్యాణ మహోత్సవా లను తిలకించారు. గ్రామ గ్రామాన వెలసిన సీతారామ లక్ష్మణ భరత శత్రుఘ్న సమేత శ్రీరామచం ద్రమూర్తి ఆలయాలు భక్తులతో పోటెత్తాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు సీతారాముల కల్యాణాన్ని, శ్రీరామచంద్రమూర్తి పట్టాభిషేక మహోత్సవాన్ని తిలకించి పునీతులయ్యారు. ఆలయాల వద్ద ఏర్పాటు చేసిన అన్నసమారాధన కార్యక్రమాల్లో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఆల యాలను రంగురంగుల పూల మండపాలతో, విద్యుత్ దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. శ్రీరామనవమిని పురస్కరించుకొని భజన బృందాల కీర్తనలు, కోలాటాలు, సాంస్కృతిక కార్యక్ర మాలతో శ్రీరామనవమి వేడుకలు ఆధ్యాత్మిక శోభను సంతరిం చుకున్నాయి. బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో బెండమూర్లంక సెంటర్ నుండి పేరూరు వై జంక్షన్ వరకు బజరంగ్‌దళ్ కార్యకర్తలు భారీ ఊరేగింపు నిర్వహించారు. జై శ్రీరామ్ నినాదాలతో మారు మోగింది. కొమరగిరిపట్నం గుర్రం వారి వీధిలో జరిగిన శ్రీరామ నవమి వేడుకలలో రాష్ట్ర బీజేపీ నాయకులు దొరబాబు, మాజీ సొసైటీ చైర్మన్ గునిశెట్టి రోహిణి కుమార్ పలువురు స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

# చట్ట సభల్లో బీసీలకు తగిన రిజర్వేషన్ అమలు చేయాలి

## - ఏప్రిల్ 11న జరుగు ఆమరణ దీక్షను జయప్రదం చేయండి

## - భారత చైతన్య యువజన పార్టీ రాష్ట్ర ఈసీ సభ్యులు సోమా గోపాల్






**కోవూరు, (రాజధాని వార్తలు):** బీసీ వై పార్టీ అధినేత వ్యవస్థపకులు బి. రామచంద్ర యాదవ్ ఇచ్చిన పిలుపు మేరకు మార్చి 31లోపు బీసీలకు న్యాయం జరిగే చట్టాలను అమలు చెయ్యాలని కోరుతూ అలా చెయ్యకపోతే ఏప్రియల్ 11న ఆమరణ నిరాహార దీక్ష లను చేపట్టనున్నట్లు అధినేత రామచంద్ర యాదవ్ సూచించరని బీసీ వై రాష్ట్ర ఈసీ సభ్యులు సోమా గోపాల్ అన్నారు. పైకార్యక్ర మంలను విజయవంతం చెయ్యడములో బీసీలంతా ఏకం కావా లని కోరారు. బీసీ రక్షణ చట్టం అమలు, చట్టసభల్లో 44 రిజర్వే షన్, రాజధాని ప్రాంతాల్లో బీసీలకు 1000 ఎకరాలు భూమి కేటాయింపు, బీసీ కార్పొరేషన్‌లకు తగిన నిధులు ఏర్పాటు, సమగ్ర కులగణన, రిజర్వేషన్ ప్రకారం విద్య ఉద్యోగములు, అమలు తదితర అంశాలపై ప్రభుత్వాలు చొరవ తీసుకొని బీసీ సామాజిక వర్గాలకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవా లని అన్నారు. బీసీల కొరకు చేస్తున్న పోరాటాలు తమ అధినేత బోడె రామచంద్ర యాదవ్‌కు మద్దతుగా బీసీలంతా ముందుకు రావాలని సోమా అన్నారు.

# ఏ పి ఈ ఎమ్ సి ఎల్‌కు మంచి రోజులు : చైర్మెన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి






**విజయవాడ, (రాజధాని వార్తలు):** ఏ పి ఈ ఎమ్ సి ఎల్ కార్యాల యంలో నిర్వహించిన బోర్డు సమావేశంలో సంస్థకు సంబంధిం చిన పలు ముఖ్యమైన అంశాలపై చర్చించి కీలక నిర్ణయాలు తీసుకున్నామని చైర్మెన్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ రిపోర్ట్‌ను సమగ్రంగా పరిశీలించామని అన్నారు. అలాగే 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను బోర్డు ముందు ప్రవేశపెట్టి ఆమోదించామన్నారు. సంస్థలో పర్మినెంట్ ఉద్యోగాల నియామ కానికి సంబంధించి ప్రణాళికను సిద్ధం చేసి, తదుపరి ఆమోదం కోసం ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు పంపించాము. ఏ పి ఈ ఎమ్ సి ఎల్ అధికారిక లోగోను బోర్డు ఆమోదించింది. త్వరలోనే లోగో ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నాము. రాష్ట్రంలోని ప్రతి ఇండస్ట్రీ ఏ పి ఈ ఎమ్ సి ఎల్ పోర్టల్‌లో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకునేలా చర్యలు చేపడుతున్నాము. భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా వాహనాల రిజిస్ట్రేషన్ కూడా తప్పనిసరి చేయాలని నిర్ణయించాము. ఇండస్ట్రీల నుంచి ఉ త్పత్తి అయ్యే వ్యర్థాలను సమర్థవంతంగా రీసైక్లింగ్ చేయడం ద్వారా కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుం టాము.

భవిష్యత్ కార్యాచరణపై కూడా సమావేశంలో విస్తృతంగా చర్చించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఈ ఎమ్ సి ఎల్ ఎమ్ ఆర్‌పి ఖజురియా ఇఫ్‌ఎస్ & టి డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ & ప్రభుత్వ ముఖ్య ప్రధాన కార్యదర్శి కాంతిలాల్ దండే ఐఏఎస్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ సెక్రటరీ శర్వానంద్ ఐఎఫ్, జిఎం విజయ కుమారి మరియు బోర్డ్ డైరెక్టర్స్ సమావేశమయ్యారు.

# రూ.5 కోట్లతో జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ ఆధునీకరణ


## - నెల్లూరు సిటీ తరహాలో రూరల్‌లో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి : మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు సిటీ తరహాలో రూరల్ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. ఇందులో భాగంగా రూరల్ పరిధిలోని పొదలకూరు రోడ్డు జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌ను రూ.5 కోట్ల వ్యయంతో ఆధునీకరిస్తున్నామని వెల్లడించారు. శుక్రవారం పొదలకూరు రోడ్డులోని ప్రభుత్వ బాలికల హైస్కూల్‌ను మంత్రి పరిశీలించి, అక్కడి మౌలిక వసతులు, తరగతి గదుల పరిస్థితిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు వీఆర్సీ తరహాలో అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, స్థానిక నేతలు మంత్రికి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల మాదిరిగానే రూరల్ ప్రాంతాల్లో కూడా పాఠశాలల రూపురేఖలు మార్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. జడ్పీ బాలికల పాఠశాల అభివృద్ధికి సీఎస్ఆర్ నిధులతో ముందుకొచ్చిన ఏఎంఆర్ కన్స్ట్రక్షన్ యాజమాన్యాన్ని అభినందించారు. ఏప్రిల్ 15 తర్వాత పనులు ప్రారంభిస్తామని తెలిపారు. అలాగే పేద విద్యార్థులకు త్వరలోనే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా నారాయణ విద్యా సంస్థల ద్వారా సైకిళ్లు పంపిణీ చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. అనంతరం ఎన్టీఆర్ నెక్లెస్ రోడ్ పరిధిలోని గణేష్ ఘాట్ వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ నిర్మిస్తున్న సి.సి రోడ్డు పనుల నాణ్యతను తనిఖీ చేసి పనుల్లో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. పనుల్లో వేగం పెంచి వీలైనంత త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ నందన్, జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీ రావు, మేయర్ సుజాత, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, స్థానిక నేతలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సాయిబాబా ఆలయంలో శ్రీరామనవమి వేడుకలు




**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** పట్టణంలోని అగ్రహారపేట సాయిబాబా ఆలయంలో శ్రీరామనవమి సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో పూలతో ప్రత్యేక అలంకారం చేయడం జరిగింది. ఉదయం పాలాభిషేకం అనంతరం బాబా వారిని పూలతో ప్రత్యేక అలంకరణ చేయడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు మంగళ వాయిద్యాలు భజన బృందంతో ఊరేగింపుగా ఉబయదాత తమ్మిరెడ్డి లోకేష్ బాబు నివాసం వరకు పట్టణ పురవీధులలో సాయిబాబా పల్లకి ఊరేగించడం జరిగింది. అనంతరం ఉభయ దాత నివాసం నుంచి అత్యంత వైభముగా భక్తుల సమూహామునందు నాయుడుపేట పట్టణ పురవీధులలో ఊరేగింపుగా గుర్రముపై గంధము తీసుకు వచ్చి వేదమంత్రాలతో బాబా వారిని అలంకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీరామనవమి నాడు బాబా వారికి ఉభయ దాత సహకారంతో గందాభిషేకం చేస్తాము మధ్యాహ్నం హారతి తదుపరి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తాము భక్తులు స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అలంకరించిన గంధాన్ని భక్తిశ్రద్ధలతో భక్తులు స్వీకరించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం ఇలాగే ఈ సంవత్సరం ఇంత విజయోత్సవముగా ఎలాంటి ఆటంకం లేకుండా జరగడానికి మూలకారమైన కమిటీ వారి కృషి భక్తుల యొక్క సహకారంతోనో ఇది సాధించామని వారందరికీ శ్రీరాముని ఆశీర్వాదం సాయిబాబా అనుగ్రహం ఎల్లవేళలా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు ఉభయ దాత తమ్మిరెడ్డి లోకేష్ బాబు, ప్రభాకర్ నాయుడు, తిరుమల నాయుడు, శ్రీధర్, మనోహర్ రెడ్డి, రామచంద్రారెడ్డి, రాజబాబు, జయరామానాయుడు, వేంకటేష్ బాబు, బాబు రెడ్డి, ముత్యాల రెడ్డి, నారాయణ, సిద్దయ్య, సిద్ధార్థ, చంద్రశేఖర్, సాయిబాబా గుడి పురోహితుడు శంకర్ మరియు భక్తులు పాల్గొన్నారు.

# కోట ఆర్ అండ్ బి ఆఫీస్ ఆవరణంలో మందు బాబుల హల్చల్

## - నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరిస్తున్న ఆర్ అండ్ బి అధికారులు - ఆర్ అండ్ బి ఉన్నతాధికారులు చొరవ చూపాలని వేడుకుంటున్న స్థానిక ప్రజలు








**కోట, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా కోట మండలంలో రహదారులు మరియు బవనమల శాఖ సబ్ డివిజన్ ఆఫీస్ ఆవరణంలో మందుబాబుల ఆగడాలు రోజురోజుకు మితిమీరుతున్నాయి. పలు విషయంపై అనేక మార్లు పత్రికల్లో వచ్చిన పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్న ఆర్ అండ్ బి అధికారులు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నియమ నిబంధనలు తుంగలో తొక్కుతున్న కోట మండల ఆర్ అండ్ బి అధికారులు నిత్యం ఇదే దారిన స్కూలు, కాలేజీలకు విద్యార్థులు పోయేటువంటి ప్రధాన రహదారిలో ఈ ఆర్ అండ్ బి ఆఫీసు ఉండడం గమనార్హం. ఆర్ అండ్ బి ఆఫీస్ ఆవరణంలో సరైన భద్రత లేకపోవడం వలన ప్రహరీ గోడ, గేటు వంటివి లేనందున మందుబాబులు నేరుగా ఆఫీసు ఆవరణములో కూర్చుని దర్జాగా మందు కొడుతున్న పరిస్థితులు, బీరు సీసాలు, మందు బాటిళ్లు, వాటర్ ప్యాకెట్లతో నిండిపోయిన ఆర్ అండ్ బి ఆఫీస్ ఆవరణం. ఇకనైనా ఉన్నతాధికారులు చొరవ చూపి ముందుబాబులు ఆగడాలకు చెక్ పెట్టి ఆర్ అండ్ బి ఆఫీస్ పరిశుభ్రతకు, భద్రతకు భరోసా కల్పించాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

# ప్రయాణికుల భద్రతకు ముమ్మర తనిఖీలు



**దొరవారిసత్రం, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో ఇటీవల కాలంలో దూర ప్రాంతాలకు వెళ్లే ప్రైవేట్ బస్సులు తరచూ ప్రమాదాలకు గురవుతుండటంతో, ప్రమాదాల నివారణ కొరకు రవాణా శాఖ, అగ్నిమాపక శాఖ, పోలీస్ శాఖ వారు కలిసి సూళ్లూరుపేట టోల్ ప్లాజా దగ్గర ముమ్మర తనిఖీలు నిర్వహించారు. దూరప్రాంతాలకు వెళ్లే ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులను క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ప్రయాణికులు భద్రత కొరకు వారికి ఏదైనా ప్రమాదాలు జరిగినప్పుడు ఎలా బయటపడాలి అని ప్రయాణికులకు అవగాహన కల్పించారు. బస్సులలో అత్యవసర ద్వారాలు సరిగా తెరుచుకుంటున్నాయా లేవా అని, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఫైర్ సిలిండర్లు సక్రమంగా పనిచేస్తున్నాయా లేవా అని, అవి ఉపయోగించే విధానం గురించి బస్సులో సిబ్బందికి తెలుసా లేదని తనిఖీ చేశారు. బస్సులకు ఫిట్నెస్, లైసెన్స్ పత్రాలు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. సరైన పత్రాలు మరియు భద్రతా ప్రమాణాలు పాటించని బస్సులకు అపరాధ రుసుములు వేశారు. భద్రతా ప్రమాణాలు పాటించని వాహనాల యందు కఠినంగా వ్యవహరిస్తామని రవాణా శాఖ ప్రత్యేక అధికారి, స్వప్నిల్ రెడ్డి, అగ్నిమాపక అధికారి హరీష్ తెలిపారు.

# రైస్ మిల్లు కాలుష్యంపై తహాశీల్దార్‌కు ఫిర్యాదు





**కోట, (రాజధాని వార్తలు):** నెల్లూరు జిల్లా కోట మండలం వెంకన్న పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని వీరారెడ్డి సత్రం గ్రామంలో ఉన్న ఒక రైస్ మిల్లు, స్థానిక కాలనీవాసుల పాలిట యముడిగా మారింది అని, మిల్లు నుంచి వస్తున్న కాలుష్య వ్యర్థాలు, బియ్యపు పొట్టుతో ప్రజలు ఊపిరి పీల్చుకోలేక ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు అని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అన్యాయంపై మండిపడుతూ గ్రామస్థులు గురువారం కోట మండల తాసిల్దార్ కటారి జయరావు, మండల అభివృద్ధి అధికారి దిలీప్ కుమార్ నాయక్‌కు వినతిపత్రం సమర్పించారు. రైస్ మిల్లు నుంచి నిత్యం వెలువడే దుమ్ము, ధూళి మరియు బియ్యపు పొట్టు నేరుగా పక్కనే ఉన్న కాలనీ నివాసాల మీదకు వచ్చి పడుతోంది. దీనివల్ల ఇళ్లలో ఉండలేని పరిస్థితి, తిండి తినలేని దౌర్భాగ్యం నెలకొంది గ్రామస్తులు అంటున్నారు. గాలిలో కలిసిన బియ్యపు పొట్టు కళ్లలో పడటంతో చిన్నపిల్లలు, వృద్ధులు తీవ్రమైన కంటి సమస్యలతో బాధపడుతున్నారు అని "మా కళ్లు పోతే సమాధానం ఎవరు చెబుతారు?" అని బాధితులు అధికారులను ప్రశ్నిస్తున్నారు. "మేము పేద కుటుం బాలం కాబట్టే మా గోడు మీకు వినబడటం లేదా?" అంటూ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ధనబలం ఉన్న రైస్ మిల్లు నిర్వాహకుల కోసం సామాన్యుల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్నారా అని వారు మండిపడుతున్నారు. ఈ సమస్యపై గతంలో అనేకసార్లు రైస్ మిల్లు యాజమాన్యానికి విన్నవించినా, వారు ఏమాత్రం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని గ్రామస్థులు ఆరోపించారు. వారి లాభాల కోసం ప్రజల ప్రాణాలను పణంగా పెట్టడం ఏంటని ఘాటుగా విమర్శించారు. ఈ నిరసన కార్యక్రమంలో వెంకన్న పాలెం సర్పంచ్ మధు యాదవ్, వైస్ సర్పంచ్ శ్రీనివాసులు, గౌడ్ సంఘ టౌన్ సొసైటీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ గౌడ్,బూత్ కన్వీనర్ కుమారి రమణ గౌడ్, కుడుముల నరేష్, మోసూరు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వెంటనే అధికారులు స్పందించి సదరు రైస్ మిల్లుపై విచారణ జరిపి, కాలుష్య నివారణ చర్యలు చేపట్టాలని, లేనిపక్షంలో కాలనీ ప్రజల పక్షాన పెద్ద ఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

# ఆధ్యాత్మిక రంగం వైపు ఎం.వి. రావు ఫౌండేషన్ శ్రీకారం

## - శిరిడి సాయి మందిరంలో భగవద్గీత పోటీలు

**కోట, (రాజధాని వార్తలు):** కోట మండలం విద్యానగర్ గ్రామంలోని శిరిడి సాయి మందిర సమీపంలో ఉన్న దత్త మందిరంలో ఆవరణలో చెందోడు గ్రామానికి చెందిన ఎం.వి.రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోకాల పటన కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఎం.వి.రావు ఫౌండేషన్ ఇప్పటివరకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరుపేదలకు సేవలు అందించడం నిర్వహించేవారు. ఈ క్రమంలో ఆధ్యాత్మిక రంగం వైపు వెళ్లేందుకు శ్రీకారం చుట్టారు. ఉగాది పర్వదినం సందర్భంగా మొదటి విడత శ్లోకాలను పటన కార్యక్రమము నిర్వహించగా, రెండవ విడతగా శ్రీరామనవమి రోజున ఎం వి రావు ఫౌండేషన్ భగవద్గీత శ్లోకాల పటన కార్యక్రమానికి భక్తులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా దత్త సాయి సన్నిధిలో అతిథులు, సాయి భక్తులు శ్లోకాలను పఠనం చేశారు. విద్యార్థినీ విద్యార్థులు మధ్య భగవద్గీత శ్లోకాల పఠనం నిర్వహించారు. స్వర్గీయ విద్యాప్రదాత ముప్పవరపు వెంకటేశ్వరరావు ఆదిలక్ష్మి చిత్రపటాలకు పూలమాల వేసి జ్యోతి ప్రజల వన చేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం విద్యార్థినీ విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను ఆలపించారు. భగవద్గీత శ్లోకాలు పోటీలకు చిన్నారులు, పెద్దలు ముందుకు వచ్చి ఈ పోటీల్లో పాల్గొన్నారు. పోటీల అనంతరం చిన్నారుల విభాగంలో మొదట, ద్వితీయ, తృతీయ పెద్దల విభాగంలో మొదట, ద్వితీయ, తృతీయ స్థానాలు దక్కించుకున్న వారికి మెమొంటో, సర్టిఫికేట్, భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. అనంతరం ఈ పోటీలకు హాజరైన వారికి సాయి భక్తులకు భగవద్గీత శ్లోకాలు పుస్తకాలను ప్రతి ఒక్కరికి అందజేశారు. శ్రీరామనవమి సందర్భంగా విద్యానగర్ షిరిడి సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించగా భరద్వాజ మాస్టర్‌కి పూజలు నిర్వహించగా, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు అన్న సంతర్పణ జరిగింది. ఈ కార్యక్రమంలో భగవద్గీత పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి, సాయి భక్తులందరికీ భగవద్గీత మొదట ద్వితీయ తృతీయ విభాగాలకు చెందిన మూడు పుస్తకాలను ప్రతి ఒక్కరికి ఎంవి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ పంపిణీ చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఎంవి రావు ఫౌండేషన్ ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం వి రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలామోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం విజయలక్ష్మి, శ్రీ షిరిడి సాయిబాబా మందిరం ట్రస్ట్ సభ్యులు వితపు. సూర్యనారాయణ, మాజీ విశ్రాంత ఉపాధ్యాయుడు రామిశెట్టి, యుటిఎఫ్ కోట మండల చైర్మన్ మనోహర్, విశ్రాంత ఆర్టీసీ ఉద్యోగి రెడ్డి, బాల భారతి శ్రీ విద్యా వికాస్ పాఠశాల సిబ్బంది, కోట వాకాడు మండలాలు కు చెందిన సాయి భక్తులు, విద్యార్థులు సాయి భక్తులు పాల్గొన్నారు. ఆధ్యాత్మిక విభాగం వైపు ఎం వి రావు ఫౌండేషన్ ప్రయత్నిస్తూ రెండవ కార్యక్రమం అత్యంత దిగ్విజయంగా నిర్వహించడంతో ఫౌండేషన్ చైర్మన్‌కు సాయి భక్తులు విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించారు. విజేతలు అయినా ఎం జశ్విన్, కే దత్త భరద్వాజ్, ఎం అరుణశ్రీ లతో పాటు కార్యక్రమానికి పాల్గొన్న వారందరికీ బహుమతిగా భగవద్గీత పుస్తకాలను అందజేశారు. ముఖ్య అతిథులు అయినా కే.రాంశెట్టి, ఎం శేఖర్ బాబు ఎం మనోహర్, కే అరుణశ్రీ, పి వాణిశ్రీ ఘనంగా సన్మానం జరిగింది.





# నాయుడుపేట బార్ అసోషియేషన్ అధ్యక్షులుగా పసల చెంగయ్య

**నాయుడుపేట, (రాజధాని వార్తలు):** నాయుడుపేట బార్ అసోసియేషన్‌కు శుక్రవారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా పసల చెంగయ్య ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా తలారి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శులుగా గోళ్ళ వీరాస్వామి, జాయింట్ సెక్రటరీగా షేక్ రఫీ కోశాధికారిగా బల్లి సుబ్రహ్మణ్యం, ఎగ్జిక్యూటివ్ మెంబెర్స్‌గా వై.మోహన్ కృష్ణ, సుష్మ చైతన్య, షేక్ అమానుల్లా, సుధీర్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరిరీగా చంద్రగిరి అమర్నాథ్ లేడీ రిప్రజెంటేటివ్‌గా ఎం.శ్రావణిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికైన వారికి పలువురు న్యాయవాదులు అభినందనలు తెలియజేశారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
## 9440662699, rajadhanivartalu.com

### EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ అఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

### HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

### MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

### REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

### NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

### RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

### COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎక్ట్రానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్సు కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి పాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మి సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టి హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# ఎస్3 స్పోర్ట్స్ ఎరీనాలో జరిగిన ఈతల పోటీలు





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** 29వ తారీకు మార్చి 2026 ఆదివారం ఎస్3 స్పోర్ట్స్ ఎరీనాలో జరిగిన ఈతల పోటీ లలో 50 మీటర్స్ బ్యాక్ స్ట్రోక్ గ్రూప్ 5 డి.వి.నిదిష్ రెడ్డి గోల్డ్ మెడల్, విశాఖ స్విమ్మింగ్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ అయిన పరవాడ ఈశ్వరరావు చేతుల మీదుగా అందుకున్నారు. విజేతలకు డి.వి.కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా విజేతలకు మెడల్స్ బహుకరించారు.

# పెద్దాపురప్పాడు పీఏసీఎస్ చైర్మన్‌గా వాసిరెడ్డి సత్యనారాయణ ప్రమాణ స్వీకారం





**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం పెద్దాపురప్పాడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) చైర్మన్‌గా వాసిరెడ్డి సత్యనారాయణ, మెంబర్లుగా మేడిశెట్టి వెంకటరమణ, మహదాసు వరప్రసాద్ సోమవారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు.

ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పంతం నానాజీ ముఖ్య అతిథిగా హాజరై నూతన చైర్మన్, వాసిరెడ్డి సత్య నారాయణ ఈ సొసైటీకి మూడోసారి చైర్మన్‌గా ఎన్నికైనందుకు, త్రిషభ్య కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సీ పేరాబత్తుల రాజశేఖరం, డీసీసీబీ చైర్మన్ తుమ్మల బాబు, పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణ మూర్తి, పెంకే శ్రీనివాస్ బాబా, కటకంశెట్టి బాబీ, చప్పిడి వెంకటేశ్వరరావు, నూరుకుర్తి వెంకటేశ్వరరావు, పబ్బినీడి పద్మావతి ప్రసాద్, ముద్రగడ రమేష్, బండారు మురళి, బోగిరెడ్డి కొండబాబు, సైనవరపు భవాని శంకర్, వెలుగుబంట్ల సూర్యనారాయణమూర్తి (సూరిబాబు), గంటా వీరన్న చౌదరి, రెడ్డిపల్లి నారాయణరావు, జోకా తాతాజీ, తదితర కూటమి నాయకులు, స్థానిక రైతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఎన్జీవో కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీని పరిరక్షించండి

- పాలక వర్గం అక్రమాలపై పరిరక్షణ కమిటీ ధ్వజం
- వేణుగోపాల స్వామి ఆలయంలో జనరల్ బాడీ మీటింగ్





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విశాఖపట్నం ప్రస్తుతం పాలక వర్గం అధ్యక్షులు ఎస్ ఎమ్ మౌలాలి.. కార్యదర్శి సబ్బం కిరణ్. సభ్యులు అచ్యుతరావు కే ఎస్ వి ప్రసాద్ తదితరులు.చేస్తున్న అక్రమాలపై సభ్యుల పోరాటం. అక్కయ్యపాలెం వేణుగోపాల స్వామి ఆలయ ప్రాంగణ ఆడిటోరియంలో ఆదివారం సొసైటీ జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రస్తుత పాలకవర్గం తీరుపై పరిరక్షణ కమిటీ సభ్యులు పూర్తిస్థాయిలో ధ్వజమెత్తారు.. ఎంతో పేరు ప్రతిష్టలు పొందిన ఈ సొసైటీను ప్రస్తుత పాలకవర్గం భ్రష్టు పట్టించిందన్నారు. ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ అనేక అంశాలను సభలో లేవనెత్తింది. 1. ఎన్జిజిఒఎస్, కోపరేటివ్ హౌస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్., న.బి-1162, 3, విశాఖపట్నం, గత సుమారు 70 సం॥ల క్రితం ఏర్పడి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, కేంద్రప్రభుత్వ ఉద్యోగులకు, ప్రభుత్వరంగ సంస్థలలో పనిచేస్తున్న కార్మికులకు అపూర్వమైన సేవలు అందించి, అనేక లేఅవుట్లు డెవలప్ చేసి, అతితక్కువ ధరలకు ఇండ్ల స్థలాలను అక్కయ్యపాలెం, అడవివరం, కప్పరాడ, పెద్ద గంట్యాడ, మధురవాడ, గుర్రంపాలెం, గౌరిపల్లి, అంతకాపల్లి తదితర ప్రాంతాల్లో సభ్యులకు కేటాయించింది. ఈ స్థలాల్లో కొన్నింటి ధరలు ఈ రోజున కోట్ల రూపాయలు విలువ చేస్తున్నాయి. నేటికి అనేకమంది ఇంటి స్థలం తీసుకోవాలంటే ముందుగా మన సొసైటీని సంప్రదిస్తారు. 2. సొసైటీకి 10.01.2023న ఎన్నికైన ప్రస్తుత పాలకవర్గం, ఈ దిగువ ఉదహరించిన అంశాలపై ఏ.పి.కో-ఆపరేటివ్ సోసైటీస్ యాక్ట్ 1964నకు, సోసైటీ బైలాస్నకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ, సభ్యులకు నష్టం కలిగించే విధంగా వ్యవహరిస్తూ, సొసైటీకి ఆర్థికనష్టం కలిగించినందున, సొసైటీ ఆఫీస్ నిర్వహణ సక్రమంగా లేనందున, సభ్యులను మరియు సొసైటీ ఆఫీసు నుంచి పరిశీలకులుగా జనరల్బాడీ మీటింగ్‌నకు విచ్చేసిన అధికారులను సైతం విలువ లేకుండా వ్యవహరించిన ఈ పాలకవర్గం చేస్తున్న ఆక్రమాలపై సభ్యులమైన మేము పోరాటం చేస్తున్నాము

# ప్రజా దర్బార్‌కి 14 వినతులు

**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** విఎంఆర్డిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్‌లో చైర్మన్ ఎంవి. ప్రణవ్ గోపాల్ ప్రజా పాల్గొని అర్జీదారుల నుంచి వినతులు అందుకున్నారు. వారితో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్లానింగ్, ఎస్టేట్ విభాగాలకు వచ్చిన వినతులను సత్వరమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వినతుల పరిష్కారంలో అన్ని అంశాలను పరిశీలించి, బాధితులకు సానుకూలంగా తగిన న్యాయం చేయాలని సూచించారు. గడువులోగా బాధితులకు సరైన సమాచారం ఇవ్వాలని ఆదేశించారు. ప్రజా దర్బార్‌కి 14 వినతులు రాగా, వాటిలో ప్లానింగ్ విభాగానికి 4, ఎస్టేట్ విభాగానికి 5, రెవెన్యూ విభాగానికి 1, పరిపాలన విభాగానికి 4 చొప్పున వినతులు వచ్చాయి. కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ కె.రమేష్, కార్యదర్శి మురళీ కృష్ణ, ఎస్టేట్ అధికారి దయానిధి, విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI No: APTEL/2015/66622, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan